# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 4, ఏప్రిల్ 2023 | 16 పేజీలు


## ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

– జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



2లో...

### రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 43



## మట్టి మాఫియాతో మైనింగ్ అధికారులు

# కుమ్మక్కు



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి నియోజక వర్గంలోని కురుమపల్లి గ్రామ పంచాయతీలో ఎయిర్ పోర్టు పక్కన ఉన్న డంపింగ్ యార్డు నిర్మించటం జరిగింది. ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 301లో గత రెండు నెలల నుంచి రాత్రి వేళల్లో ప్రొక్లైన్‌తో పెద్ద ఎత్తున లారీ, టిప్పర్లతో పెద్దపల్లి జిల్లా కేంద్రానికి అక్రమ మట్టి రవాణా చేస్తున్నట్లు కురుమపల్లి సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య పేర్కొన్నారు. ఈ అక్రమ మట్టి తరలింపుపై పలుమార్లు పెద్దపల్లి తహశీల్దార్, పాలకుర్తి తహశీల్దార్, రెవెన్యూ డివిజనల్ అధికారి, ఖనిజ శాఖ ఎడి, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, కూత వేటు దూరంలో తహశీల్దార్ కార్యాలయం ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి స్పందించకపోవడం పట్ల జిల్లాలో సర్వత్రా విమర్శలకు తావిస్తుంది.



రెండు నెలలకు పైగా ప్రొక్లైన్లతో తవ్వకాలు

ఏఏ శాఖకు ఎంతెంత వాటా..?

2 లో..



## మండుతున్న

# ఎండలు



**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** ఎండలు దంచి కొడుతున్నాయి. ఈ ఏడాది వర్షపాతం అధికంగా నమోదైనప్పటికీ ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గలేదు. ఫిబ్రవరి రెండవ వారం నుండే క్రమక్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మార్చిలోనే 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ఈ నెల, మే మాసాల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. దీంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.

2 లో..

## ఈ ఏడాది

## 750లక్షల టన్నుల బొగ్గు

# ఉత్పత్తి సాధించాలి

నాలుగు కొత్త ప్రాజెక్ట్‌ల నుంచి 100లక్షల టన న్నుల బొగ్గు ఉత్పత్తి చాలా కీలకం

ఏరియా జిఎంల సమీక్ష సమావేశంలో చైర్మన్ అండ్ ఎండి ఎన్.శ్రీధర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి 2023-24 ఆర్థిక సంవత్సరంలో 750లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ఈ ఏడాదిలో ప్రారంభంకానున్న నాలుగు కొత్త ఓపెన్ కాస్టు గనుల నుంచి నిర్దేశిత ఉత్పత్తిని సాధించడం అత్యంత కీలకమని సంస్థ చైర్మన్ అండ్ ఎండి ఎన్.శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జిఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.



2 లో..



2లో...

## మంత్రులకు, ఎంపికి స్వాగతం పలికిన

# గులాబీ శ్రేణులు

మంత్రి గంగుల సొంతూరు పైడిపల్లిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు ఎర్రబెల్లి,కొప్పుల

పైడిపల్లిలో మంత్రులు దయాకర్‌రావు, ఈశ్వర్, కమలాకర్‌లతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపి రవిచంద్ర

# మండుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి..)

గత సంవత్సరం జూలై, ఆగస్టు, సెప్టెంబర్ మాసాలో్ల కురిసిన వర్షాలకు చెరువులు నిండి జలకళను సంతరించుకున్నాయి. కొని్న చెరువులు అలుగులు కూడా పోశాయి. వ్యవసాయ బావుల్లో కూడా నీటి మట్టం ఆశించిన స్థాయిలో పెరిగింది. అనూహ్యంగా ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో మెల్లమెల్లగా నీటి మట్టం తగ్గుతుం డడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత వారం రోజులుగా ఉక్కపోత కూడా తీవ్రమైంది. ఎండకు ఉక్కపోత తోడవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కూలర్లు, ఎసిలకు గిరాకీ పెరిగింది. ఎండ వేడిమి, ఉక్కపోతను తట్టుకునేందుకు ఎసిలు, కూలర్లు వాడక తప్పడం లేదు. దీంతో విద్యుత్ వినియోగం కూడా పెరిగింది. వ్యవసాయానికి విద్యుత్ వినియోగం తగ్గగా గృహాల విద్యుత్ వినియోగం రోజు రోజుకు పెరుగుతుంది. ఇదిలా ఉండగా భూగర్భ జలాలు తగ్గుతుండడంతో చేతి పంపుల్లో కూడా నీటిమట్టం తగ్గుతుంది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. చెరువుల్లో పూర్తి స్థాయిలో నీరు ఉన్నప్పుడే బావులు, బోర్లలో నీటి మట్టం తగ్గకుండా ఉంటుంది. తరువాత వేసవిలో తాగు నీటి సమస్య ఉండదు. భూగర్భ నీటి మట్టం తగ్గితే గ్రామాల్లో మంచి నీటి ట్యాంకులు నిండని పరిస్థితి నెలకొంటుంది. అదే విధంగా గ్రామాల్లో మిషన్ భగీరథ ట్యాంకుల నుండి సక్రమంగా నీరు సరఫరా జరగడం లేదు. కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాల్లో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకులు కొన్ని చోట్ల నిరుపయోగంగా ఉత్సవ విగ్రహాలుగా మారాయి. తరుచుగా పైప్‌లైన్ లీకేజి కావడంతో నీరు వృధాగా పోతుంది. ఎక్కువ శాతం గ్రామాల్లో మిషన్ భగీరథ లక్ష్యం నెరవేరకపోవడంతో ప్రజలు విమర్శిస్తున్నారు. ఏర్పాటు చేసిన ట్యాప్‌లు తుప్పు పట్టిపోయాయి. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపధ్యంలో మిషన్ భగీరథ ట్యాంకులు పూర్తి స్థాయిలో వినియోగంలో ఉంటే ప్రజలకు కొంత మేరకు ఉపశమనం కలిగేది. కానీ పలు గ్రామాల్లో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. ఇదిలా ఉండగా ఏప్రిల్ 3 వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొన్నారు. పలు జిల్లాల్లో ఎండలు మండుతాయని స్పష్టం చేశారు. ఇప్పటికే 45 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరాయి. రానున్న నాలుగు రోజుల్లో మరింత పెరుగుతాయని వాతావరణశాఖ అధికారులు సూచిస్తున్నారు. ఏప్రిల్ 3 వరకు రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయని పేర్కొంటూ ఆరెంజ్ ఎలర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. మిగిలిన జిల్లాలలో ఎల్లో రంగు సూచికను జారీ చేశారు. ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండేందుకు వాతావరణ శాఖ చర్యలు చేపట్టింది. ఉష్ణోగ్రతలను బట్టి వాతావరణ శాఖ మూడు రకాల సూచికలను జారీ చేసింది. 36 డిగ్రీల సెల్సియస్ - 40 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు ఉంటే ఎల్లో, 41-45 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు ఉంటే ఆరెంజ్, 45 డిగ్రీల సెల్సియస్‌పైన ఉంటే రెడ్(హెచ్చరిక) సంకేతాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో భూగర్భ నీటి జలాలు మరింత తగ్గే అవకాశం ఉందని జనం ఆందోళన చెందుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే తాగు నీటి సమస్య జఠిలం కానుంది. పనులకు వెళ్లే వారు ఎండ తీవ్రత నేపధ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేని పక్షంలో వడదెబ్బకు గురికావాల్సి వస్తుంది. శీతల పానియాలకు గిరాకీ పెరిగింది. జనం ఎండ వేడిమికి తట్టుకోలేక జ్యూస్‌లు తాగేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పుచ్చకాయలకు డిమాండ్ పెరిగింది. శరీరానికి చలువ కావడంతో పుచ్చకాయలను ప్రజలు ఎక్కువగా కొంటున్నారు. పేదవాడి ఫ్రిజ్ అయిన కుండలకు గిరాకీ పెరిగింది. పేదలు కుండలు కొనుగోలు చేసుకుని చల్లటి నీటిని తాగుతున్నారు. చలివేంద్రాలు ప్రారంభించేందుకు కూడా స్వచ్ఛంధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ ఎండలు మండుతుండడంతో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరగడం, భూగర్భ జలాలు తగ్గడం తదితర పరిస్థితులను చూస్తున్న జనం ఏప్రిల్, మే మాసాల్లో పరిస్థితులు ఎలా ఉంటాయోనని తలుచుకుని ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఎండలు ఎక్కువగానే ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు పలు సందర్భాల్లో సూచించడంతో జనం బెంబేలెత్తుతున్నారు. ఇప్పటి నుండే తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలి

మొదటి పేజి తురువాయి..

- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను స్వతరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారలకు సూచించారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 23 ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫీర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరం చూపాలని అన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మంత్రులకు, ఎంపికి స్వాగతం పలికిన గులాబీ శ్రేణులు

మొదటి పేజి తురువాయి..



**వెల్గటూర్,ప్రభాతవార్త :** మంత్రి గంగుల కమలాకర్ సొంతూరు జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లిలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, కొప్పుల ఈశ్వర్‌లు పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం పైడిపల్లికి విచ్చేసిన మంత్రులు దయాకర్‌రావు, ఈశ్వర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రలకు గులాభీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. డప్పులు, బోనాలు, లంబాడి, కోలాటం కళాకారుల నృత్యాలు, టపాసులు పేల్చుతూ యువత, మహిళలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, చుట్టుప్రక్కల గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. మంత్రులు దయాకర్‌రావు, ఈశ్వర్, కమాలాకర్‌లు అంబారిపేట్ నుంచి తాళ్ల కొత్తపేట వరకు రూ.12 కోట్లు, పైడిపల్లి నుంచి పడకల్ వరకు రూ.1.40 కోట్లతో రోడ్లు, రూ.30 లక్షలతో ఇంటిగ్రేటెడ్ కమ్యూనిటీ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపి రవిచంద్ర మంత్రులు దయాకర్‌రావు, ఈశ్వర్, కమలాకర్ లతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కమలాకర్ స్వగృహానికి చేరుకుని వారి తండ్రి గంగుల మల్లయ్య పటేల్, అన్న ప్రభాకర్ చిత్రపటాలకు పూలు చల్లి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అద్భుతంగా అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమాలను సమపాళ్లలో చేపట్టిన సిఎం కేసిఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దారని చెప్పారు. ఇవాళ తెలంగాణ గ్రామాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ గ్రామాలలో అనేక మౌళిక సదుపాయాలు కల్పించిన ఘనత కెసిఆర్‌కి దక్కుతుందని, రూ.14 వేల కోట్లు ఖర్చుపెట్టి పల్లె ప్రగతి, ప్రతి గ్రామానికి ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్, డంపింగ్ యార్డ్ , నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, కల్లాలు, రైతు వేదికలు, వైకుంఠదామాలు, కల్పించడం వల్ల ఇలా గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. మరోవైపు సమృద్ధిగా సాగునీరు, రైతులకు ఎదురు పెట్టుబడిగాఈ రైతుబంధు, రైతుభీమా, రుణాల మాఫీ, అందుబాటులో విత్తనాలు, ఎరువులు, చివరికి పంటలు కొనుగోలు వరకు అనేక కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యధిక మొత్తంలో పెన్షన్లు, ఒంటరి మహిళలకు, దీర్ఘకాలిక పేషంట్లకు, ఎయిడ్స్, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు కూడా అందిస్తున్నామని మంత్రులు తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లాలు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తులు చేశామని అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపుగా వ్యవహరిస్తుందని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఈశ్వర్, కమాలాకర్‌లు ఆరోపించారు. నిధులు ఇవ్వకపోగా వివిధ పథకాల్లో కోతలు విధిస్తూ రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేస్తుందన్నారు. ఇందుకు ఉదాహరణగా ఉపాధి హామీ కార్యక్రమాన్ని వారు వివరించారు. అలాగే రాష్ట్రపరంగా చేసే అప్పుల విషయంలోనూ అనేక ఆంక్షలు విధించారని వారన్నారు. బిజెపి ఎంపిల వల్ల రాష్ట్రానికి గాని, వారి ప్రాతినిధ్యం వహిస్తున్న పార్లమెంట్ నియోజకవర్గంకు గాని, చివరకు వారి సొంత గ్రామాలకు కూడా ఒరిగిందేమి లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, ఎంపిపి కునమల్ల లక్ష్మి, జెడ్పిటిసి బి.సుధారాణిరామస్వామి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఎస్పీ భాస్కర్, అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవో మాధురి, సర్పంచ్ గంగుల నగేష్, గంగుల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది 750లక్షల టన్నుల బొగ్గు

# ఉత్పత్తి సాధించాలి

మొదటి పేజి తురువాయి..



ముందుగా ఆయన గత ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ తన చరిత్రలోనే అత్యధికంగా 671 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 418 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి సాధించడంపై హర్షం ప్రకటిస్తూ ఏరియాలో జిఎంలకు కార్మికులకు, అధికారులకు తన అభినందనలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ఐదు ఏరియాలు, 11 ఓపెన్ కాస్టులు, 8 భూగర్భ గనులు వంద శాతం కన్నా ఎక్కువ ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంపై ఆయన అభినందనలు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 750లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి ఇదే స్ఫూర్తితో పని చేయాలని, ఈ భారీ లక్ష సాధనలో అన్ని అనుమతులు లభించిన ఒడిశాలోని నైని, కొత్తగూడెంలోని వికె ఓపెన్ కాస్ట్, ఇల్లందు ఏరియాలోని జికె ఓసి, గోలేటి ఓసి నుంచి 104లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చాలా కీలకం కానుందని తెలిపారు. రానున్న మూడేళ్లలో 800లక్షల టన్నుల ఉత్పత్తి మైలు రాయితోపాటు 50వేలకోట్ల టర్నోవర్‌ను సాధించేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డైరెక్టర్లు ఎన్.బలరాం, డి.సత్యనారాయణ రావు, ఎన్‌వికె శ్రీనివాస్, అడ్వైజర్ సురేంద్ర పాండే, ఇడి కోల్‌మూవ్‌మెంట్ జె.అల్విన్, వివిధ విభాగాల జిఎంలు ఎం.సురేష్, సిహెచ్.నర్సింహ రావు, కె.సూర్యనారాయణ, ఆర్జీ 1 నుంచి జిఎం చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మట్టి మాఫియాతో మైనింగ్ అధికారులు కుమ్మక్కు

మొదటి పేజి తురువాయి..

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో మట్టి మాఫియా రోజు రోజుకు పెచ్చు మీరుతోందని, రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లా కేంద్రం కావడంతో గృహ నిర్మాణాలు పెరగడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్లు ఏర్పాటు చేయడంతో గృహ అవసరాలకు, వెంచర్ల మట్టి రోడ్ల ఏర్పాటుకు పెద్ద ఎత్తున అవసరం ఉండటంతో మట్టి వ్యాపారులు ఇదే అదునుగా భావించి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా సంబంధిత అధికారులకు పెద్ద ఎత్తున ముడుపులు ముట్ట చెప్పడంతో మట్టి వ్యాపారులకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రభుత్వ నియమ, నిబంధన ప్రకారం మైనింగ్ ఎడి వద్ద నుంచి రాయాల్టీ అనుమతులు పొంది ఉదయం వేళల్లో పనులు కొనసాగించాలని, వాహనాలకు విధిగా వే బిల్లులు ఉండాలని, కానీ మట్టి దొంగలు రాత్రి 9గంటల నుంచి ఉదయం 6గంటల వరకు వందలాది లారీలు, ట్రాక్టర్లతో ఎలాంటి వే బిల్లులు, అనుమతులు పొందకుండా ప్రభుత్వ ఖజానాకు పెద్ద ఎత్తున కోట్ల రూపాయల ఆదాయం కొల్లగొడుతున్నారని సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ మైనింగ్ పోలీసు అధికారులు సమన్వయంతో మట్టి మాఫియా వ్యక్తులపై చట్టరిత్యా చర్యలు తీసుకొని ప్రొక్లైన్, లారీ, టిప్పర్లు సీజ్ చేయాలని కోరారు.

ఈ విషయంపై వార్త ప్రతినిధి వివరణ కోరగా, మైనింగ్ ఎడి సాయిథ్ తెలిపిన వివరాల ప్రకారం అనుమతులు పొందినప్పటికీ సాయంత్రం 6గంటల నుంచి ఉదయం 6గంటల వరకు ఎలాంటి మట్టి తరలించడం కానీ, ఇసుక తరలించడం కానీ చేపట్టరాదని పేర్కొన్నారు. అదేవిధంగా నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్న అక్రమార్కులపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఎడి సాయినాథ్ తెలిపారు.



## భాగవత శ్రవణంతో మోక్షం : బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి

**కోరుట్ల, ప్రభాతవార్త**

భాగవత శ్రవణంతోనే మానవులకు మోక్షం లభిస్తుందని బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోషకుమార్‌శాస్త్రి అన్నారు. పట్టణంలోని వాసవీ కళ్యాణ భవనంలో శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచన జ్ఞానయజ్ఞం అట్టహాసంగా సోమవారం ప్రారంభించారు. మొదటగా శ్రీవేణుగోపాలస్వామి ఆలయం నుండి మేళాతాళాలు, మంగళ హారుతులతో భాగవత గ్రంథాన్ని, ప్రవచకులు బ్రహ్మశ్రీ డాక్టర్ సంతోషకుమార్‌శాస్త్రిని ఊరేగింపుగా కళ్యాణ భవనానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద అర్చకులు పాలెపు రాముశర్మ ఆధ్వర్యంలో స్వస్తి పుణ్యాహవచనం, కలశస్థాపన, శ్రీకృష్ణ భగవానునికి పూజలు, పూట భాగవత ప్రవచనాన్ని పురాణ ప్రవర, ప్రవచన నిధి బిరుదాంకితులు, శ్రీశృంగేరి శారదా పీఠం ఆస్థాన పౌరాణికులు, స్వధర్మ సేవా ఫౌండేషన్



వ్యవస్థాపకులు బాచంపల్లి సంతోషకుమార్ శాస్త్రి ప్రారంభించారు. నవవిధ భక్తి మార్గాలలో కలియుగంలో శ్రవణ భక్తి చాలా సులభ తరమైనదని, శ్రీమద్భాగవత కథా శ్రవణంతో ముక్తి పొందినవారు ఎందరో ఉన్నారని, కేవలం ఏడురోజుల భాగవత శ్రవణంతో పరీకిత్తు ముక్తి పొందాడని తెలిపారు. ప్రతి హిందువు భారత, భాగవత, రామాయణాధి గ్రంథాల సారాన్ని శ్రవణం చేయడం ద్వారా హిందూ ధర్మాన్ని గురించి అర్థం చేసుకొని మన విధర్మీయులు చేసే కువిమర్శలకు ధీటుగా జవాబు చెప్పే విధంగా ఎదుగాలన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేష్, భాగవత సప్తాహ నిర్వాహణ కమిటీ సభ్యులు నీలి కాశీనాథ్, మంచాల జగన్, చిద్రాల నారాయణ, పడిగెల శ్రీనివాస్, ఎలిమిల్ల రాంనారాయణ, మేడి కిషన్, జలేందర్, శ్రీనివాస్, రాజేశ్వర్‌లతో పాటూ సుమారు 4వందల మంది మహిళలు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**కోరుట్ల, ప్రభాతవార్త:**

మహిళలు ఆర్థికంగా ఎదిగినపుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళలకు మూడు నెలల పాటూ శిక్షణ ఇచ్చారని వారిలో 80శాతం ఉన్న 70మంది మహిళలకు కుట్టు మిషన్, ధృవపత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి :**

పట్టణంలో ఈ నెల 5వ తేదిన బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుట్ల ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంపై దిశానిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో పట్టణ, మండలాధ్యక్షుడు అన్నం అనీల్,దారిశెట్టి రాజేష్, వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కౌన్సిలర్లు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.



## బీడీ కార్మికులకు కరువుభత్యం చెల్లించాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త**

ఏప్రిల్ 1 నుండి బీడీ కార్మికులకు పెరిగిన కరువుభత్యం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సామల్ల మల్లేశం, సుతారి రాములులు అన్నారు. పట్టణంలోని సి.ప్రభాకర్ భవన్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమావేశం కార్యదర్శి కొక్కుల శాంత ఆధ్వర ్యంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీడి కార్మికలకు ఏప్రిల్ నెల నుండి పెరిగిన కరువుభత్యంను కలుపుకొని వెయ్యి బీడీలకు రూ. 232.04 కూలిని చెల్లించాలన్నారు. ఈపీఎఫ్ ఉద్యోగ భవిష్యనిధి నుండి కనీస పెన్షన్ రూ. 3వేలు కేంద్ర ప్రభుత్వం చెల్లించాలని, ప్రధానమంత్రి గృహ నిర్మాణ




ఆవాస్ యోజన పథకం కింద బీడీ కార్మికులు ఇల్లు నిర్మించాలని, ఆయుష్మాన్ భారత్ బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్ పథకాలు స క్రమంగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు ముక్రం, చెన్న విశ్వనాథం, అనసూయ, గాదా దేవదాస్ రాధ, అశోక్, ఉస్మాన్, కిరణ్, బాగమ్మ, వంశీకృష్ణలు పాల్గొన్నారు.




## అతిథి అధ్యాపకుల వేతనాలు చెల్లించాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ అధ్యాపకులకు గత 6నెలలుగా వేతనాలు నోచుకోకుండా నానా ఇబ్బందులు పడుతున్నారని వారికి వేతనాలు చెల్లించాలని జిల్లా అతిథి అధ్యాపకుల జిల్లా అధ్యక్షుడు గుర్రాల సాయికృష్ణ అన్నారు. సోమవారం ఆయన విలేకర్ల మాట్లాడుతూ రాష్ట్రంలో 404జూనియర్ కళాశాలల్లో సుమారు 18వందల మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారని, నవంబర్ నుండి ఇప్పటి వరకు వేతనాలు మంజూరీ కాలేదన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం కాకుముందు నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులను అడ్మిషన్ చేర్పించడంలో మావంతు సహకారాలు అందించామన్నారు. జగిత్యాల జిల్లాలో 53మంది అధ్యాపకులు పనిచేస్తున్నారని, వారి కుటంబ అవసరాలు, సమస్యల దృష్టా వేతనాలు వెంటనే మంజూరీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## ఘనంగా శ్రీశివపార్వతుల కళ్యాణం

**కథలాపూర్, ప్రభాతవార్త**



మండలంలోని సిరికొండ గ్రామంలోని శ్రీమహదేవస్వామి ఆలయంలో శ్రీశివపార్వతుల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవఱనలో శివపార్వతుల విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణాన్ని చేపట్టారు. ఈ కళ్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణానికి హాజరైన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, అర్చకులు, గ్రామస్థులు, స్వాములు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మెప్మా టీఎంసీ రాజయ్య మృతి

**కోరుట్ల, ప్రభాతవార్త**

మేడిపల్లి మండల శివారులో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బెజ్జంకి రాజయ్య(42) అక్కడికక్కడే మృతి చెందాడు. మండల శివారులో గుర్తు తెలియని లారీ రాజయ్య ఢీకొని తలపై నుండి వెళ్లడంతో మృతి చెందారు. మల్యాల నూకపల్లి గ్రామానికి చెందిన రాజయ్య మెట్‌పల్లి మున్సిపాలిటీలోని మెప్మా విభాగంలో టీఎంసీగా పనిచేస్తున్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## ఫిష్మర్మెన్స్ సమావేశంలో మండల నాయకులు

**కథలాపూర్, ప్రభాతవార్త**




ఫిషర్మెన్స్ జాతీయ అధ్యక్షుడు ఆమ్ స్ట్రాంగ్ ఫెర్నాండో, రాష్ట్ర అధ్యక్షుడు మెట్టు సాయికుమార్‌ల ఆధ్వర్యంలో ఆలిండియా ఫిష్మర్మెన్స్ 7వ సమావేశం పలు రాష్ట్రాల ఫిషర్మెన్స్ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ రాష్ట్ర కాంగ్రెస్ ఫిషర్మెన్స్ కార్యదర్శి మండలానికి చెందిన కల్లెడ గంగాధర్, జిల్లా ఫిషర్మెన్స్ చైర్మెన్ రజినీకాంత్, కార్యదర్శి రుత్థానారాయణ, సిరికొండ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుకంటి జనాధారణను జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలు

### - పాలకుర్తి బిఆర్‌ఎస్ నాయకులు

**పాలకుర్తి, ప్రభాతవార్త.**

రామగుండం నియోజక వర్గంలో ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రోజు రోజుకు ఆయనకు జనాధారణ పెరుగుతుందని, దీన్ని జీర్ణించుకోలేక కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆయనపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని పాలకుర్తి బిఆర్‌ఎస్ నాయకులు అన్నారు. సోమవారం బసంతనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ఇంజపురి నవీన్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుంచి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిరంతరం రామగుండం ప్రజలకోసం శ్రమిస్తున్నారని, రోజుకు 18 గంటలు ప్రజల కోసం పని చేస్తున్నారని అన్నారు. అకుంటిత దీక్షాతో మాలాధారణ చేపట్టి ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరవేస్తూ, ఈ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తున్నారని



అన్నారు. కరోనా సమయంలో సైతం ప్రాణాలను లెక్క చేయకుండా ప్రజల బాగుకోరారని అన్నారు. ఆ సమయంలో నువ్వు ఎక్కడ ఉన్నామని ప్రశ్నించారు. వైఎస్సార్‌కు దగ్గరి వ్యక్తిగా చెప్పుకునే నువ్వు శాప్ చైర్మన్‌గా క్యాబినేట్ హోదాలో ఈ ప్రాంతానికి చేసింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. కేవలం రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొనే ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై విమర్శలు, అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడని అన్నారు. ఇదే సమావేశంలో మాట్లాడిన మండల బిఆర్‌ఎస్ అధికార ప్రతినిధి ముల్కాల కొంరయ్య మాట్లాడుతూ మాలాధారణ చేసుకుంటే మాల విలువ తెలుస్తుందని, ఏనాడు మాల ధరించని నువ్వు మాలాధారణ చేసిన స్వామిని కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదని అన్నారు. జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ గతంలో అదికారంలో ఉన్న సమయంలో ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని, కేవలం ప్రజల దృష్టిని ఆకర్షించాలనే ఉద్దేశంతో రామగుండం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై విమర్శలకు మక్కాన్‌సింగ్ పాల్పడుతున్నాడని, రానున్న రోజుల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. సమావేశంలో పుట్నూరు సర్పంచ్ వేల్పుల రాజ్‌కుమార్ శారద, జయ్యారం సర్పంచ్ కొప్పు పుష్పలత రాజేశం, వేంనూర్ సర్పంచ్ కోల లత, బిఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఎండి.హుస్సేన్, మండల టిఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తీగల తిరుపతి, ఈసాల తక్కళ్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీను, నాయకులు కాసర్ల కిరణ్, తిరుపతి తదితరులున్నారు.

# చిరుధాన్యాలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

- నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు
- గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం





గంభీరావుపేట, ప్రభాతవార్త : చిరుధాన్యాలతోనే సమాజంలోని ప్రజలు ఆరోగ్యవంగా ఉంటారని నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్‌లో భాగంగా గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర పంతులు ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని దత్తసాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సామూహిక సీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమంలో నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ గర్భిణీ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. గతంలోని ప్రజలు దంపుడు బియ్యం తిని ఎలాంటి రోగాలు లేక ఎన్నో సంవత్సరాలు ఆరోగ్యంగా ఉన్నారని నేడు మెరుపులాంటి పాలిష్ బియ్యం తిని ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఔషద గుణాలు ఉన్న రాగులు, జొన్నలు, సజ్జలు వంటి చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని వెల్లడించారు. నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు చిరుధాన్యాలు తినాలనే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పోషకాహార లోపంతో అనారోగ్య సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతంలోని పేదల కోసం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఆర్థికసాయం అందిస్తుందని వెల్లడించారు. వ్యవసాయ రంగంలో రైతులు వరి పైననే దృష్టి కేంద్రీకరించకుండా చిరుధాన్యాలను పండించాలన్నారు. తద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. గర్బిణీ లు పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటేనే తల్లీబిడ్డా ఆరోగ్యవంతంగా ఉంటారని ప్రతి ఒక్కరూ పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రభుత్వం ఎంతో చేసిందన్నారు. అనంతరం పలువురు గర్బిణీలకు సామూహిక సీమంతాలు చిన్నారులకు అన్నప్రాసన అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వంగ కరుణ జడ్పీటీసీ కొమిరిశెట్టి విజయ, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ, సిడిపివో అలేఖ్య, సూపర్‌వైజర్ పద్మజ, బిఆర్‌ఎస్ మండల గ్రామశాఖ అధ్యక్షులు పాపగారి వెంకట స్వామి గౌడ్, పెద్దవేణి వెంకటి, ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, అక్కపల్లి రాజనర్సింహారెడ్డిలతో పాటు వివిధ గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

- సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్



తంగళపల్లి, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల తొమ్మిదిన హైదరాబాదులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్ మండల ప్రజలను కోరారు. ఈ మేరకు తంగళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదలను దోచుకుంటుందని అన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రధాని మిత్రుడైన ఆదానికి కట్టబెడుతుందని ఫైర్ అయ్యారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తీసుకువస్తుందని మండిపడ్డారు. దేశంలోని మతాల మధ్య కులాల మధ్య చిచ్చురేపి ఓట్లను రాబట్టుకొని అధికారంలో ఉండాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే దేశంలో దళితులపై అనేక రకాల దాడులు జరుగుతున్నాయని అన్నారు. వీటన్నింటిని వ్యతిరేకిస్తూ తెలంగాణలో బలమైన పోరాటాలు చేయాలనే ఉద్దేశ్యంతో సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో తొమ్మిదో తారీఖు నాడు హైదరాబాదులో జరిగే బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమ నాగరాజు, కార్తీక్, అంకం బాలరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాన్షీరాం విగ్రహ ఆవిష్కరణ విజయవంతం చేయాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త :



కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఈ నెల 8న బహుజన పితామహుడు మాన్యశ్రీ కాన్షీరాం విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని బీఎస్పీ మండలశాఖ అధ్యక్ష ఉపాధ్యక్షులు అనిల్, సతీష్‌లు పిలుపు నిచ్చారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని అమర వీరుల స్థూపం ఎదుట కాన్షీరాం విగ్రహావిష్కరణ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విగ్రహ ఆవిష్కరణకు బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తుండి బహిరంగ సభ నిర్వహిస్తు న్నందున పెద్ద ఎత్తున నాయకుల కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి యారపు రాజబాబు, కార్యదర్శులు రాఘవపురం వెంకటేష్, దోసల ఉపేందర్, భీమ్రావు, పెండ్యాల బాలయ్య, ఎర్రోళ్ల దేవరాజ్, తిరుపతి, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను చందురి్త మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తి భూమి భుక్తి, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమురయ్య అమరత్వం ప్రధాన కారణమన్నారు. దొడ్డి కొమురయ్య ప్రపంచ చరిత్రలో వీరుడిగా చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కడారి నరేష్, రాకం రవి, భూజ్యోతి, మట్కం మమత, స్వప్న విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

# అక్రమ లే అవుట్‌లపై పంచాయతీ అధికారుల ఉక్కుపాదం

వేములవాడ, ప్రభాతవార్త :





వేములవాడ మండలం మారుపాక గ్రామపంచాయతీ పరిధిలోని అక్రమ లే అవుట్లపై పంచాయతీ అధికారులు ఉక్కుపాదం మోపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని అనుమతి లేని లే అవుట్లను రోడ్డులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి జేసిబితో రోడ్డుకు అడ్డంగా కందకం కొట్టించడంతో పాటు జేసిబితో ఖనిలను తొలగించి రోడ్డులను పూర్తిగా దున్నివేశారు. అలాగే అందరికీ తెలిసే విధంగా ఐరన్ బోర్డులను నాటటుక ఆర్డర్ పెట్టామని ఒకటి రెండు రోజుల్లో ఆ పనిని కూడా పూర్తి చేస్తామని ప్రజలు ఎవరూ అక్రమ వెంచర్లలో క్రయ విక్రయాలు జరపకూడదని పంచాయతీ కార్యదర్శి నాయిని శ్రీనివాస్ తెలిపారు. ఎంపిడివో శ్రీధర్ మాట్లాడుతూ డిటిసిపివో అనుమతులు లేని ఏ వెంచర్ అయినా అక్రమ వెంచర్ కిందకే వస్తుందని అలాంటి అక్రమ వెంచర్‌ల డెవలపర్‌లపై క్రిమినల్ కేసులు పెట్టడానికి కూడా సిద్దమన్నారు.

# చందుర్తిలో వాహనాల తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా వాహనాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు సరైన ధృవపత్రాలు కలిగి ఉండాలని లేనియెడల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. నెంబర్ ట్యాంపరింగ్, నెంబర్ ప్లేట్ మార్పు ఇలాంటివి చేసినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, అతివేగంతో వాహనాలు నడపకూడదని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని హెచ్చరించారు. అలాగే డ్రంకన అండ్ డ్రైవ్ తనిఖీలు కూడా చేపట్టారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్లివిరిసన మత సామరస్యం...

- హనుమాన్ మాలదారులకు అన్నదానం నిర్వహించిన ముస్లిం సోదరుడు

తంగళపల్లి, ప్రభాతవార్త : తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములకు ముస్లిం సోదరుడు సర్దార్ ఖాన్ అన్నదానం (భిక్ష) కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ మేరకు హిందూ ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని సామాజిక దృక్పథంతో హిందూ సాంప్రదాయంలో హనుమాన్ మాలదారులకు భిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన సర్దార్‌ఖాన్‌ను గ్రామస్తులు, హనుమాన్ దీక్షాపరులు అభినందించారు. సర్దార్‌ఖాన్ కుటుంబానికి ఆంజనేయస్వామి ఆశీస్సులు ఉండాలని హనుమాన్ మాలదారులు ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# రైతు భీమాతో కుటుంబాలకు భీమా

## చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



కొడిమ్యాల,ప్రభాతవార్త : రైతు భీమాతో కుటుంబాలకు ధీమా కలుగుతుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.కొడిమ్యాల మండలంలో సోమవారం రైతు భీమా కుటుంబాలకు ప్రొసిడింగ్ అందజేశారు.మండలంలో పూడూర్ బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ తల్లి బక్కశెట్టి లక్ష్మి అనే రైతు అనారోగ్యంతో చనిపోయారు.వారి పేరుమీద కేవలం 4 గుంటల భూమి మాత్రమే ఉంది.వారి ఇంటికి వెళ్లి రూ.5 లక్షల విలువ గల రైతుభీమా ప్రొసిడింగ్ అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు బాగోగుల గురించి ఆలోచించేది దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్అని,రైతు చనిపోతే రైతుభీమ పథకం ద్వారా రైతులను ఆదుకున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని అన్నారు.ఎల్ఐసితో ఒప్పందం చేసుకొని సంవత్సరానికి దాదాపుగా మూడు వేల కోట్ల రూపాయలు రైతుల తరపున భీమా ప్రీమియం కడుతుందని తెలిపారు.రైతుభీమా పథకం ద్వారా రైతు చనిపోయిన కుటుంబానికి ఆర్థిక భరోసాని ఇస్తుందని తెలిపారు.రైతుల కోసం రైతుబంధు పథకం ద్వారా సంవత్సరానికి ఎకరానికి రూ.10 వేలు ఇస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని అన్నారు.

## ఆరో తరగతి విద్యార్థి ప్రజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



సర్కార్ బడిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ ప్రజావాణిలో సోమవారం ఆరో తరగతి విద్యార్థి విశ్వంతు ఫిర్యాదు చేశాడు.జిల్లా కేంద్రంలోని ఓల్డ్ హైస్కూల్లో 6వ తరగతి చదువుతున్న విశ్వంక్ పాఠశాలలో బాత్రూంలు,త్రాగునీటి సౌకర్యాలు,గదులలో ఫ్యాన్లు సరిగ్గా లేవని ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశాడు.ఈ ఫిర్యాదును స్వీకరించిన అధికారులు సంబంధిత అధికారుల ద్వారా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామంలో హనుమాన్ దీక్ష స్వాములకు బిక్ష కార్యక్రమం (అన్నదానం)లో పాల్గొని ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి ఆశీర్వదించిన పూజారులు,స్వాములు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ దామోదర్‌రావు,ప్యాక్స్ వైస్ చైర్మన్ సురేంధర్,సర్పంచ్ ప్రభాకర్,ఉప సర్పంచ్ మహేష్,గ్రామ శాఖ వెంకటి,నాయకులు,హనుమాన్ దీక్ష స్వాములు,తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షునిగా బొజ్జ సుధాకర్

శంకరపట్నం, ప్రభాత వార్త:



ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ ఆదేశాల మేరకు సోమవారం శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన బొజ్జ సుధాకర్‌ను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించినట్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ.... జిల్లా ఉపాధ్యక్షునిగా అంబేద్కర్ సంఘం అభివృద్ధి కొరకు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. నాపై నమ్మకంతో నియమించినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్, జిల్లా అధ్యక్షులు సాంబారి కొమురయ్య, ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ లకు సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన భారతి భట్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : జగిత్యాల పొలాస వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్‌గా నూతనంగా నియామకం అయిన భారతీ భట్ సోమవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో పొలాస వ్యవసాయ కళాశాల స్టాఫ్ డా.సంపత్, డా.జాన్సీ, డా.సాయికుమార్ తదితరులు ఉన్నారు.

## దేశాయిపల్లి ఉపసర్పంచ్‌గా తిరుపతి రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామ నూతన ఉప సర్పంచ్‌గా నల్ల తిరుపతి రెడ్డిని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల అభివృద్ధి అధికారి కె. శ్రీనివాస్ తెలిపారు. గతంలో ఉప సర్పంచ్ గా పనిచేసిన కరుణాకర్ ను అవిశ్వాసంతో 3 నెలల క్రితం తొలగించడంతో జిల్లా అధికారుల ఆదేశంలో సోమవారంఎన్నిక ఏర్పాటు చేయగా 8 మంది వార్డు సభ్యులకు గాను 6 గురు హజరై 3 వవార్డు సభ్యులు నల్ల తిరుపతి రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన వివరించారు.

**-- ఎన్నిక పట్ల సంబరాలు....**

ఉప సర్పంచ్ ఎన్నిక పట్ల ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామసభ్యులు టపాసులు కాల్చి సంబరాలు పంచుకున్నారు.

## సీనియర్ జర్నలిస్టు నిరంజన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



గత నెల 12న పెద్దపల్లి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు జనగామ నిరంజన్ అనారోగ్య కారణాల వల్ల మృతి చెందగా ఆయన కుటుంబానికి టియు డబ్ల్యూజె ఐజెయు మెట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆగ సురేష్, ప్రధాన కార్యదర్శి బూరం సంజీవ్, గౌరవ అధ్యక్షులు దాసం కిషన్, ఉపాధ్యక్షుడు ఎండి.అజీం, తరి రాజశేఖర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరెల్లి మల్లేష్, జిలకర రమేష్, మొలుగూరి కమల్ తదితరులున్నారు.

## జగిత్యాల జిల్లా సహాయక బృందం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

జగిత్యాల,ప్రభాతవార్త :




జగిత్యాల కొత్త బస్టాండ్‌లో ప్రభుత్వ హాస్పిటల్‌లో జగిత్యాల జిల్లా సహాయక బృందం ఆధ్వర్యంలో సోమవారం చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సభ్యులు సంజీవ్‌రెడ్డి,రాజ్ కుమార్,రాజేశేఖర్,అరవింద్,వెంకటేష్,చంద్ర తేజ,నాగరాజ్,శేఖర్‌లు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

### -- ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇట్టవేన కొమురయ్య మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య బాధితుని ఇంటికి చేరుకుని పార్థివ దేహంపై నివాళులు అర్పించి, మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తాత్కలిక ఖర్చుల నిమిత్తం ఆయన 2వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, వార్డు సభ్యుడు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్య, వికలాంగుల సంఘం అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్‌తో తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల మరమ్మత్తుకు ఆర్థిక సహాయం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి ఎలైట్ ఆధ్వర్యంలో సెక్రటరీ లయన్ సతీష్ రెడ్డి సహకారంతో ఆయన తండ్రి పొందుగుల గోపి రెడ్డి జ్ఞాపకార్థం పెద్దపల్లిలోని శిశు మందిర్ పాఠశాల మరమ్మత్తుల కోసం 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. అధ్యక్షులు వేల్పూరి సంపత్ రావు చేతుల మీదుగా పాఠశాల వారికి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, జెడ్‌సి కంకటి శ్రీనివాస, సయ్యద్ అతిఫ్, మంతెన క్రిష్ణ, ప్రధానాచర్యులు లక్ష్మయ్య, పాఠశాల కమిటీ సభ్యులు శశాంక, కావేటి రాజగోపాల్, తుడుపునూరు వెంకటేశం, మల్లారెడ్డి, హనుమంత రావు తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

## దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకు ముఖ్యమంత్రి కృషి

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ రైతాంగ వీరుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ జయంతి సందర్బంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.రైతుల పక్షాన రైతుల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు దొడ్డి కొమురయ్య లాంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని 14 ఏండ్లు పోరాటం చేసి,చావు నోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన ముఖ్యమంత్రి కెసిఆర్అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాతనే దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ,కొండ లక్ష్మణ్ బాపూజీ,సేవాలాల్ మహారాజ్,పివి



నర్సింహారావు,కొమురం భీమ్ లాంటి మహానుభావులను గౌరవించు కుంటున్నామన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండగలా మారిందని, రైతుల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని,24 గంటల కరెంటు,రైతుబంధు,భీమా,సకాలంలో ఎరువులు, విత్తనాలు,గోదాంల నిర్మాణం, మార్కెట్ల నిర్మాణాలు చేసుకుంటూ ముందుకు వెళుతు న్నామని అన్నారు.రైతు పక్షపాతి ప్రభు త్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్య క్రమంలో కౌన్సిలర్ కుసరి అనిల్ కుమార్,ఎచ్సిఎ జిల్లా మెంబర్ దావా సురేష్,నాయకులు దయాల మల్లారెడ్డి, కచ్చు రాయమల్లు,పుల్ల మల్లయ్య,పుల్ల గంగారాం, పుల్ల మహేష్, దయాల రాజాం, సయిల్ల కొమురయ్య, పుల్ల రాజమల్లు,పుల్ల గట్రాజం, ఎల్దుర్తి కొము రయ్య, చెట్టె రమేష్,చెట్టే మహేంధర్,చెట్టే నర్సయ్య, మొగుళ్ల పోచ మల్లయ్య, పృద్విరాజ్ రావు,పుల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ ఐక్య వేదిక పోస్టర్ ఆవిష్కరణ

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున తెలంగాణ మాదిగ వేదిక పోస్టర్ ఆవిష్కరించారు.ఈనెల ఆరవ తేదినా మండల కేంద్రంలోని జెపిఆర్ కన్వెన్షన్ జరిగే తెలంగాణ మాదిగ ఐక్యవేదిక బహిరంగ సభకు మండలంలోని మాదిగ కులానికి చెందిన నాయకులు కార్యకర్తలు,మహిళలు,కవులు,కళాకారులు హాజరుకావాలని ఐక్యవేదిక జిల్లాకు కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం అన్నారు.నియోజకవర్గ కో కన్వీనర్ మంతెన రాజుతో కలిసి పార్లమెంటు విడుదల చేసిన మండల అధ్యక్షులు లింగంపల్లి.అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తూ అనిచివేస్తున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు లింగంపల్లి లక్ష్మన్,జిల్లా కో కన్వీనర్ చొప్పదండి బుజ్జిలింగం,నియోజకవర్గ కో కన్వీనర్ మంతెన రాజు,మంతెన కుమార్,మంతెన నాగరాజు,చొప్పదండి స్వామి,చొప్పదండి రాజయ్య, చొప్పదండి నర్సయ్య,చొప్పదండి శ్రీకాంత్,దీకొండ భూమయ్య,దూడ కనకయ్య,మాచర్ల తిరుపతి,భూమయ్య,దూడ తిరుపతి,మంతెన పెద్దరాజు, తదితరులు పాల్గొన్నారు.

## దోలూరులో చోరీ

### 7 తులాల బంగారు నగలు అపహరణ

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలంలో దోలూరు గ్రామంలో కొత్తపెల్లి ఉమాదేవి ఇంటిలో శనివారం రాత్రి చోరీ జరుగగా బంగారు, వెండి ఆభరణాలతో పాటు కొంత నగదు ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉమాదేవి ఈ నెల 1న తమ బంధువుల పెళ్లికోసం ఉదయం వేళలో ఇంటికి తాళంవేసి వెళ్లగా మరుసటి రోజు ఆదివారం సాయంత్రం తిరిగివచ్చారు. ఇంట్లోకి రాగానే కొందరు దుండగులు ఇంట్లోకి ప్రవేశించినట్లు గుర్తించింది. బీరువాలోని సామాగ్రి చిందరవందరగా పడి ఉండగా బీరువాలోని లాకర్ తెరిచి చూడగా అందులో భద్రపరుచుకున్న ఏడు తులాల బంగారు ఆభరణాలు, 14 తులాల వెండి ఆభరణాలతో పాటు రూ.5 వేల నగదు, ఇంట్లో అమర్చిన రెండు స్పీకర్లను ఎత్తుకెళ్లినట్లు గ్రహించారు. చోరీ జరిగిన విషయం పోలీసులకు తెలుపగా ఎస్ఐ-2 రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రైతులు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ధర్మపురి, ప్రభాతవార్త :



రైతులు వ్యవసాయ సాగుకోసం తీసుకున్న రుణాలను సద్విని యోగించు కోవాలని జైన ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు సొల్ల నరేష్ అన్నారు. కెడిసిసి బ్యాంకు ద్వారా 53మంది రైతులకు మంజూరైన వ్యవసాయ రుణాలు రూ.60 లక్షల 20 వేలను డైరెక్టర్లతో కలిసి నరేష్ సోమవారం పంపిణీ చేశారు. బావి, పైప్‌లైన్ తవ్వకంతో పాటు ఇతర వ్యవసాయ సాగుకోసం రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుసునూరుపల్లి సర్పంచ్ ఎండం లక్ష్మారెడ్డి, నక్కలపేట సర్పంచ్ మొగిలి శేఖర్, సహకార సంఘం ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు గంగారెడ్డి, లక్ష్మి, మాధవరెడ్డి, రాజయ్య, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిక ఐక్యవేదిక కరపత్ర ఆవిష్కరణ

బుగ్గారం,ప్రభాతవార్త



జగిత్యాల బుగ్గారం మండలం జెడ్పిటిసి బాదినేని రాజేంధర్ చేతుల మీదుగా తెలంగాణ మాదిగల ఐక్యవేదిక కరపత్ర ఆవిష్కరణ జరిగింది.ఈనెల 6వ తేదినా ఎండపల్లి మండలంలో జెపిఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే మాదిగల ఐక్యవేదిక బహిరంగ సభకు మాదిగ సామాజిక వర్గీయులందరూ ఏకతాటిగా తరలిరావాలని జగిత్యాల జిల్లా కన్వీనర్ దూడ జీవన్ పిలుపునిచ్చారు.మాదిగల న్యాయపరమైన కోరికలు ప్రభుత్వ భూములలో సాగులో ఉన్న వారందరికీ పట్టాపాస్ బుక్‌లు జారీ చేయాలి.ఇల్లులేని మాదిగ కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు ఇవ్వాలి.మాదిగ కమ్యూనిటీ హాల్లో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మాదిగ డప్పు కళాకారులకు మహిళా కోలాట కళాకారలకు 3000 జీవన భృతి కల్పించాలని ఈ సందర్బంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగల ఐక్యవేదిక జగిత్యాల జిల్లా కో కన్వీనర్ దూడ జీవన్,బుగ్గారం మండల కన్వీనర్ నక్క శంకర్,దళిత నాయకులు,చీపల్లి పోచమల్లు,నక్క గంగారాం,న్యాతరి కళ్యాణ్,న్యాతరి రాకేష్,దూడ శంకర్,దూడ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ అదనపు ఎస్పీగా జనార్ధన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఆర్మడ్ రిజర్వ్ (ఎఆర్) అదనపు ఎస్పీగా ఆర్. జనార్ధన్‌రెడ్డి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు పరీక్ష రాసే నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 695 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ధర్మపురి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 176 మంది విద్యార్థులకు 176 మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 174 మంది విద్యార్థులకు 173 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారు. చైతన్య భారతి విద్యానికేతన్ పాఠశాలలో 103 మందికి 103 మంది, మగ్గిడిలో గల మోడల్ పాఠశాలలో 243 మందికి 243 మంది హాజరైనట్లు ఎంఈవో భూమయ్య తెలిపారు. చీఫ్ సూపరిండెంట్లుగా సిహెచ్.రాజన్న, కిషోర్, హరికిరణ్, కె.పోచయ్య విధులు నిర్వహించగా డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లుగా చంద్రహరి, సంతోష్‌కుమార్, గంగయ్య, రాజయ్యలు విధులు నిర్వహించారు.

## వార్షికోత్సవాల ద్వారా విద్యార్థులతో ఉత్సాహం పెరుగుతుంది

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పాఠశాలలో వార్షికోత్సవాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఉత్సాహం పెరుగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.రూట్స్ పరివార్ ఉత్సవ్ 2022-23 వార్షికోత్సవం చిన్నారులతో నిర్వహించడం అభినందనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. చదువుతోపాటు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ ఆక్టివిటీస్ లోను విద్యార్థులని ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజ మాన్యాన్ని అభినందించారు. పట్టణంలోని రూట్స్ స్కూల్ పరివార్ 2022-23 మహోత్స వాన్ని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం,ఆటపాటలను నేర్పించడం ద్వారా మంచి ఫలితాలు ఉంటా యన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక, కార్యక్ర మాలను వీక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,జిల్లా సంక్షేమ అధికారి బోనగిరి నరేష్,డా.ఆకుతోట శ్రీనివాస్ ,జిల్లా లైబ్రరీ మాజీ డైరెక్టర్ చెటుపల్లి సుధాకర్, కౌన్సిలర్లు బొడ్ల రాజు,పంబాల రాము,స్కూల్ మేనేజ్మెంట్ ఉమాకాంత్, శారద మేడం ఉపాధ్యాయులు, పిల్లలు,తల్లిదండ్రులు అందరూ పాల్గొన్నారు.


## తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ తొలి అమరవీరుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్ని సోమవారం జూలపల్లి మండల కేంద్రంలోని మల్లన్న గుడి ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కొప్పుల మహేష్ మాట్లాడుతూ తెలంగాణలో వెట్టి చాకిరికి దోపిడికీ వ్యతిరేకంగా తెలంగాణ సేనాను స్థాపించి నైజాం సైన్యాన్ని చీల్చి చెండాడని అన్నారు. 1946 జులై 4న నైజాం అల్లరి మూకలు విసునూరులో తుపాకి తూటాలకు బలై వీర స్వర్గం పొందాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకుడు ప్రదీప్‌కుమార్,కురుమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు గుంటి శంకర్,జిల్లా కార్యదర్శి బండా రమేష్,మన్మథ శేఖర్ పాల్గొన్నారు.

# వేతనాలు లేక అతిథి (గెస్ట్ లెక్చరర్స్) అధ్యాపకుల గోసలు



**రాయికల్, ప్రభాతవార్త :**
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు గత 6 నెలలుగా వేతనాలకు నోచుకోకుండా చాలా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. రాష్ట్రం మొత్తం మీద 404 జూనియర్ కళాశాలలో మొత్తం దాదాపు 1800 మంది అతిథి అధ్యాపకులు పనిచేస్తున్నారు. వారికి నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి మరియు జూన్ నెల వేతనాలు ఇంకా మంజూరు కాలేదు. విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందు నుండి అంటే గత సంవత్సరం మే నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ కొరకు తిరిగి విద్యార్థులను చేర్పించడంలో మా వంతు సహాయ సహకారాలు అందించి జూన్ నుండి లేదా జూలై ఆగస్టులో మమ్ములను విధుల్లోకి తీసుకొని ప్రతినెలా జీతాలు ఇవ్వకుండా ఎప్పుడో బడ్జెట్ వచ్చినప్పుడు ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా చేయడం వల్ల అతిథి అధ్యాపకులు చాలా ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. ఈ విధంగా చేయడం వల్ల అతిథి అధ్యాపకులు చాలా ఇబ్బందులకు గురికావడం జరుగుతుంది. జగిత్యాలలో 53 మంది అధ్యాపకులు పనిచేయడం జరుగుతుంది. మన జిల్లా అతిథి అధ్యాపకుల తరపున జిల్లా అధ్యక్షుడు గుర్రాల సాయికృష్ణ తక్షణమే మా వేతనాలను మంజూరు చేయాలని ప్రభుత్వం నాకు విజ్ఞప్తి చేయడం జరిగింది. విద్యాసంవత్సరం ముగిసిన తర్వాత 31 మార్చి రోజున కాంట్రాక్ట్ లెక్చరర్స్ బదిలీల వల్ల జగిత్యాల జిల్లాలో 13 మంది అధ్యాపకులు వారి ఉదో ్యగం కోల్పోవడం జరిగింది. వారిని కూడా ఎక్కడైతే జిలాలో బదిలీల వల్ల ఖాళీలు ఏర్పడ్డాయో ఆ స్థానాలలో వారికి అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేఉ్తన్నాం. జీతాలు మరియు మాకు ఉద్యోగ భద్రత కల్పించి మమ్ములను ఆదుకోవాలని 12 నెలల వేతనం మరియు పీరియడ్ విధానం ఎత్తివేసి సమాన పనికి సమాన వేతనం మంజూరు చేయాలని జగిత్యాల జిల్లా అతిథి అధ్యాపకుల అధ్యక్షులు గుర్రాల సాయికృష్ణ ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

## లింగన్నపేటలో చలివేంద్రం ప్రారంభం

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**



గంభీరావుపేట మండలం లింగన్నపేట బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ మహేష్ సోమవారం ప్రారంభించారు. హరిహర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడానికి 16 సంవత్సరాలుగా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మునుముందు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగన్నగారి దయాకర్‌రావు, దుబాసి రాజు, ఆటో యూనియన్ అధ్యక్షులు దేవేందర్, ఉపాధ్యక్షులు మోతీరామ్, సభ్యులు బాపురావు, శ్రీనివాస్, నారాయణ, చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు దొడ్డి కొమురయ్య

**- ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**



తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను ఎంపీపీ పడిగెల మానస అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. పోరాట వీరులకు నిత్యం స్ఫూర్తినిస్తున్న అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, ఎపివో నాగరాజు, నవీన్, మధు తదితరులు పాల్గొన్నారు.

### కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

మండల కేంద్రంలో కురుమ సంఘం మండల అధ్యక్షుడు ఎగుర్ల కరుణాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం దొడ్డి కొమురయ్య చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ప్రతిఒక్కరూ దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాద నరేష్, కనుకరాజ్, రమేష్, ప్రశాంత్, శ్రీకాంత్, చందు, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు ప్రారంభం

**రాయికల్, ప్రభాతవార్త :**



రాయికల్ మండలంలోని ఐదు పరీక్షా కేంద్రాల్లో సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. రాయికల్ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 155 మంది బాలికల ఉన్నత పాఠశాలలో 109 మంది ప్రగతి విద్యాలయంలో 160 మంది 424 మంది పరీక్షలు రాయగా, మండలంలోని భూపతిపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో 120 మంది, అల్లీపూర్ ఉన్నత పాఠశాలలో 195 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాశారు. రాయికల్ మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి 739 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 389 మంది అబ్బాయిలు కాగా 350 మంది అమ్మాయిలు పరీక్షలు రాశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు 504 మంది ఉండగా ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 235 మాత్రమే ఉన్నారు. మొదటిరోజు పరీక్ష కాబట్టి వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పరీక్షా కేంద్రాలలో తాము పరీక్ష రాసే గది సంఖ్య తెలుసుకోవడానికి సహకరించారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీటి సౌకర్యం వైద్య సదుపాయంకై ఏఎన్ఎంలను కేటాయించారు. రాయికల్ పోలీసు సిబ్బంది తగు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా రాశారని చీఫ్ సూపరిండెంట్లు డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. ప్రత్యేక తనిఖీ అధికారులు రాయికల్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## చందుర్తిలో కాంగ్రెస్ పార్టీ నిరసన



**చందుర్తి, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీపై బిజెపి ప్రభుత్వం అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులను పార్లమెంట్‌లో ప్రశ్నించే హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రపంచంలో 609 స్థానంలో ఉన్న ఆదానిని ఏ మంత్రదండంతో 2వ స్థానానికి ఎదిగారని ప్రశ్నించారు. ఎన్నికోట్ల కాంట్రాక్టులను ఆదానికి ఇచ్చారని మండిపడ్డారు. ఆ మంత్రదండం ఏమిటో చెబితే మేము ఆర్థికంగా ఎదుగవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యంగౌడ్, గొట్టె ప్రభాకర్, బొజ్జ మల్లేశం, సంతపూరి బాలు, అవారి రమేష్, గుడిపెల్లి హరీష్, తదితరులు పాల్గొన్నారు.




## పోరాట సూర్పికి ప్రతిక దొడ్డి కొమురయ్య

**-జిడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



భూమి కోసం,భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోదుడు దొడ్డి కొమురయ్య అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ అన్నారు.దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయంలో చిత్రపటానికి జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మట్లాడుతూ పోరాట సూర్పికి దొడ్డి కొమురయ్య ప్రతీక అని పేర్కొన్నారు.తెలంగాణ కోసం అయన చేసిన కృషిని కొనియాడారు. పోరటం ప్రజలందరికి సూర్పినిస్తూనే ఉంటుందన్నారు.తెలంగాణ ఏర్పడిన నాటి నుండి గొల్ల కుర్మల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, అర్డివో పవన్ కుమార్,మోహన్ రావు, జిల్లా రవాణా అధికారి కొండల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పది వార్డుల ప్రజలతో ఆత్మీయసమ్మేళనం

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



పట్టణంలోని పదివార్డుల కార్యకర్తలతో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవడం జరుగుతుందని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు.సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమ్మేళన సన్నాహకు సమావేశంలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి మాట్లాడుతూ 60లక్షల సభ్యత్వాలు కలిగిన అతి పెద్ద పార్టీ బిఆర్ఎస్ పార్టీ ని అన్నారు. బిఆర్ఎస్ కార్యాకర్తలకు సభ్యత్వానికి ప్రమాద భీమా సౌకార్యం ఉంటుందని అన్నారు.ప్రమాదవశాత్తు కార్యకర్త మరణిస్తే రెండు లక్షల రుపాయల వరకు ప్రమాద భీమా చెక్కును వారి కుటంబానికి అందజేయడం జరిగిందన్నారు.పట్టణ కమిటి,అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు, వార్డ్ కమిటిలు,ముఖ్య నాయకులతో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం పట్టణంలో ఈ నెల 5న 1,2,3,4,5,6,14,15,16,17 వార్డుల రేణుక ఎల్లమ్మ పంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో టిఎస్‌పిటిడిసి చైర్మన్ గుడూరి ప్రవిణ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు చీటి నర్సింగరావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ నక్సల్స్‌ని ఆదుకోండి

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
సమ సమాజ స్థాపన కోసం విప్లవ పార్టీలో (సిపిఐఎంఎల్ జనశక్తి)లో పనిచేసి జనజీవన స్రవంతిలో ఉన్న తంగళపల్లి మండలంలోని మాజీలకు ఇల్లు నిర్మించుకోవడానికి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న సర్వే నెంబర్ 377లో ఒక్కొక్కరికి ఐదు గుంటల భూమిని కేటాయించానలి తహసీల్దార్ సదానందంకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు ప్రభుత్వపరంగా తమరిని ఆదుకోవాలని మాజీలు కోరారు. ఈ కార్యక్రమంలో నక్క విజయ్, గధగొని సాగర్, వావిలాల సాయికుమార్

# సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి

- దేశ అత్యున్నత చట్టసభల్లో ఉన్న ఎంపి అరవింద్ అలా మాట్లాడవద్దు
- జీవితాలను త్యాగాలు చేసిన అనేకమంది బిజెపి నాయకులు
- నా జీవితం తెలిసిన పుస్తకం - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ రైతు పక్షపాతి అని,విష సంస్కృతిని జగిత్యాలకు తేవద్దని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్‌పై జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మండిపడ్డారు.సోమవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ బిజెపి నాయకులు పన్నాల తిరుపతిరెడ్డిపై అక్రమ కేసులు పెట్టించామని తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా ఖండిస్తున్నానన్నారు.తాను ఎదుటి వ్యక్తికి నష్టం చేయాలని ఏనాడు భావించనని తన ఫ్లెక్సీలను కాల్చివేసినా కేసు పెట్టలేదన్నారు.ఇదంతా ఎంపి అర్వింద్ డైరెక్షన్లో ఆడిన నాటకమన్నారు.వాజ్‌పాయ్ కాలం నాటి బిజెపికి నేటి బిజెపికి ఎంతో తేడా ఉందని ఇప్పుడంతా ప్రతిపక్ష పార్టీలను వేధింపులకు గురిచేసే బిజెపి ఉందన్నారు.అత్యున్నత చట్టసభ పార్లమెంట్ సభ్యుడైన అర్వింద్ మాట్లాడే భాష సరిగా లేదని రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తని వారి తండ్రి కూడా ఏనాడు ఇంత నీచంగా మాట్లాడలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.వాస్తవానికి బిజెపి నాయకుడు తిరుపతిరెడ్డిపై నేను రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో కేసులున్నాయని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు ఉన్నా అప్పటి కాంగ్రెస్ నాయకుల సహకారంతో మరుగున పడిందన్నారు.చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని పోలీసు వాహనంపై ఎక్కి నష్టం చేస్తే ఊరుకుంటారా అని ప్రశ్నించారు.అలాగే ఒక పోలీసు అధికారి చొక్కా పట్టుకొని నూకేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అయ్యిన సంఘటన అందరికీ తెలుసన్నారు.గత తొమ్మిది సంవత్సరాలుగా తిరుపతిరెడ్డి రాజకీయంగా విభేదిస్తున్నా ఏనాడు పట్టించుకోలేదని ఎమ్మెల్యే అన్నారు.దయతో జగిత్యాల బిజెపి నాయకులను కోరుకుంటున్నానని ఇంతవరకు ఇక్కడ లేని నీచ అబద్ధపు సంస్కృతిని జగిత్యాలలో ప్రవేశపెట్టొదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కోరారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు గట్టు సతీష్,దావా సురేష్,బాల ముకుందం,బాలె శంకర్,అడువాల లక్ష్మన్,కూతురు శేఖర్‌తో పాటు పలువురు ఉన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వేకువ జామునే నిద్రమేల్కొని రాజన్నకు తలనీలాలు సమర్పించి పవిత్ర పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం క్యూలైన్లలో బారులు తీరారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది.

## మహిళల ఆరోగ్య పరిరక్షణకు
# ఆరోగ్య మహిళా కేంద్రాల కృషి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళా ఆరోగ్య పరిరక్షణకు ఆరోగ్య మహిళా కేంద్రాలు కృషి చేయాలని, ప్రభుత్వం కల్పించే సదుపాయాలను మరింత మంది మహిళలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ అన్నారు సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ ఆరోగ్య మహిళా కేంద్రాల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆరోగ్య మహిళా కేంద్రాలపై ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేయాలని సూచించారు. ప్రతి మహిళకు తప్పనిసరిగా థైరాయిడ్, అనీమియా, ఎంఎన్‌డి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి మహిళకు ఓరల్, రొమ్ము క్యాన్సర్ క్లినికల్ పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. 55 సంవత్సరాలు పైబడిన ప్రతి మహిళకు బి 12 లోపం పరీక్షల నిర్వహణ చేపట్టాలని సూచించారు. యాప్‌లో వివరాలు నమోదు, సమస్యలపై నివేదిక ఇవ్వాలని, రిఫరల్ కేసులను ఆశా కార్యకర్తలు ఫాలోప్ చేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, ఇతర వైద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 10 ఏళ్లు దాటితే ఆధార్ కార్డు అప్‌డేట్ తప్పనిసరి

- అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 10ఏళ్ల దాటితే ఆధార్ కార్డు అప్‌డేట్ తప్పనిసరిగా చేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మీ నారాయణ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ ఆధార్ అప్‌డేట్ కోసం తీసుకుంటున్న, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆధార్ కార్డు అప్‌డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని, దాని వల్ల కలిగే లాభాలను విస్తృతంగా గ్రామాలలో ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్ పద్మావతి, ఈడిఎం కవిత, ఆధార్ రీజనల్ ఆఫీస్ అధికారి శోభన్, పోలీస్ అధికారి వై.చంద్రశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## పదవ తరగతి మొదటి రోజు పరీక్షకు 7925 మంది హాజరు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పదవ తరగతి మొదటి రోజు పరీక్షకు 7925 మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్షలో 7936 మంది విద్యార్థులకు గాను 7925 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 99.86శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, ఒక స్టేట్ లెవల్ అబ్జర్వర్‌లను నియమించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 17 పరీక్ష కేంద్రాలు, స్టేట్ లెవెల్ అబ్జర్వర్ ఐదు పరీక్ష కేంద్రాలను, డిఈవో 7 పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారని, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు.

## ఏప్రిల్ 4న సదరం స్లాట్ బుకింగ్

- డిఆర్‌డిఓ వి.శ్రీధర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఏప్రిల్ 4న మంగళవారం ఉదయం 11.30గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు ఏప్రిల్ 6, 20వ తేదీల్లో నిర్వహించే క్యాంప్ స్లాట్‌ల కోసం, దృష్టి లోపం ఉన్న వారు ఏప్రిల్ 13 నాటి స్లాట్ కోసం, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఏప్రిల్ 19న స్లాట్ కోసం, వినికిడి లోపం ఉన్న వారు ఏప్రిల్ 27 నాటి స్లాట్ నమోదు కోసం, ఏప్రిల్ 4న ఉదయం 11.30గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తు దారు దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంగత్వ పరీక్ష కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్‌లను తీసుకొని రావాలని సూచించారు.

## పదవ తరగతి విద్యార్థులు ఆర్టీసి సేవలను
# సద్వినియోగం చేసుకోవాలి

- జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప



**మల్యాల, ప్రభాత వార్త:** ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేర్చడమే తెలంగాణ ఆర్టీసి లక్ష్యమని, ఇందుకోసం టిఎస్ఆర్టీసి ఆధ్వర్యంలో ప్రయాణికులకు మరిన్ని మెరుగైన సేవలను అందిస్తున్నట్లు జగిత్యాల డిపో మేనేజర్ వెంకట నర్సప్ప తెలిపారు. సోమవారం ఆయన ప్రభాత వార్తతో మాట్లాడుతూ.... టెన్త్ పరీక్షల సందర్భంగా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ హాల్ టికెట్ చూపించి పరీక్ష కేంద్రాలకు ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నట్లు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంత వరకు జగిత్యాల నుండి తిరుపతికి నడుపుతున్న సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్‌స్థానంలో సూపర్ లగ్జరీ బస్సును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందులో ప్రయాణించే ప్రయాణికులకు 2వేల టికెట్ చార్జీ ఉంటుందని కొండపైన టిఎస్ఆర్టీసి అధికారులు అందుబాటులో ఉండి సదరు ప్రయాణికులను తిరుమల దేవస్థానంలో దర్శనం కు సహకరిస్తామని కూడా తెలిపారు. జగిత్యాల నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరే బస్సు మర్నాడు ఉదయం నాలుగు గంటలకు తిరుపతిలో చేరుకుంటుందని డిఎం వివరించారు. అంతేకాకుండా సోమవారం రోజు జగిత్యాల నుండి చొప్పదండికి వయా గోపాల్ రావు పేట, మల్యాల బస్సును ప్రారంభించినట్లు కూడా తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు టిఎస్ఆర్టీసి సేవలు అందించే విధంగా ఈ బస్సును ప్రవేశపెట్టినట్లు తెలిపారు.

## ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్‌కు వినతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వం మహనీయుల జయంతి ఉత్సవ కమిటీలను ఏర్పాటు చేయాలని పెద్దపల్లి అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణకు కెవిపిఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఆర్‌పిఎస్, మహిళా సంఘం నాయకులు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కల్లేపల్లి అశోక్, మామిడిపల్లి బాపయ్య, రామలక్ష్మి, సిరిసిల్ల శంకర్, ఈదునూరి ప్రేమ్ కుమార్, మోదుంపల్లి శ్రావణ్, సేపల్లి రవీందర్, గణపతి, బచ్చల రాజయ్య, లక్ష్మి, మధుకర్, రేణ తదితరులున్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మంద మకరంద్




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలోని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధ్యానత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 40 ఫిర్యాదులు వినతులు వచ్చాయి.కార్యక్రమంలో ఆర్డీవోలు వినోద్‌కుమార్, మాధురి, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## లాభాల బాటలో కేడీసీసీ బ్యాంకు చిగురుమామిడి శాఖ

- బ్యాంకు మేనేజర్ గూడురి అనిత



**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండల కేంద్రంలో ఉన్న, ది కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, ప్రభుత్వ భాగస్వామ్య కేడీసీసీ బ్యాంకు చిగురుమామిడి శాఖ 2022-23 ఆర్థిక సంవత్సరానకు గాను 23.70 కోట్ల డిపాజిట్లతో, 29.51 కోట్ల రుణాలతో 53.21 కోట్లకు చేరుకుందని, 1.17 కోట్ల రూపాయల లాభాల బాటలో ఉన్నట్లు మేనేజర్ గూడూరి అనిత సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఖాతాదారులకు నిరంతరం సేవల్ని అందించడంలో తాము, తమ సిబ్బంది కృషి చేస్తున్నామని, ఖాతాదారులకు కంప్యూటరైజ్ సేవలతో బాటు లాకర్ సదుపాయం, ఆన్‌లైన్, గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం వంటి సేవల్ని కూడా అందిస్తున్నామని, 24గంటల పాటు అంతరాయం లేకుండా ఏటీఎం ద్వారా నగదు లావాదేవీలను కూడా ఖాతాదారులకు అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. రైతులకు అనుకూలమైన, సకాలంలో రుణాలను అందించటంలో స్వల్ప నిబంధనలతో సులభతరం చేస్తున్నామని వారు అన్నారు. లాభాల బాటలో పయనిస్తున్న కేడీసీసీ చిగురుమామిడి శాఖకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్క ఖాతాదారుడికి, బ్యాంకు సిబ్బందికి, సింగిల్ విండో సిబ్బందికి, పాలక వర్గానికి, సెర్ప్ సిబ్బందికి, సీనియర్ ఆఫీసర్స్‌కి, బ్యాంకు సీఈఓ, బ్యాంకు ప్రెసిడెంట్, పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మేనేజర్ అనిత తెలిపారు. రాబోవు ఆర్థిక సంవత్సరానికి కూడా ఇదే విధమైన సహాయ సహకారాలు అందించాలని వారు కోరుతున్నారు.

# గోడలెక్కిన రామగుండం రాజకీయం

## - కాంగ్రెస్ - బిఆర్ఎస్ పోటా పోటీగా ప్రచారం
## - ఇంకా రంగంలోకి దిగని భాజాపా





**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండంలో ఎన్నికల ప్రచారం గోడలపై వ్రాతల వరకు వెళ్లింది. కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అయితే ఇక వాల్ రైటింగ్ స్థాయిలో ప్రచారం చేస్తున్నారంటే ఏ స్థాయిలో ఉన్నారో అర్థం అవుతుంది. ఒక్క గోదావరిఖని పట్టణానికి పరిమితం కాకుండా మొత్తం రామగుండం నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ చెయ్యి గుర్తుకే ఓటు వేయాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాజ్‌ఠాకూర్‌ను గెలిపించాలని ప్రజలను కోరుతూ ఎన్నికల ప్రచారం మొదలైంది. ఇక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కోరుకంటి చందర్ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరుతూ వాల్ రైటింగ్ చేయడం ప్రజలలో ఎన్నికల వాతావరణం కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఒక్క అడుగు ముందుకు వేసి భారత భావి ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ అంటూ ప్రచారం చేస్తున్నారు. అలాగే రాష్ట్రంలో పార్టీ గురించి ప్రస్థానంలో రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలని రామగుండం నియోజక వర్గంలో తీవ్ర స్థాయిలో ప్రచారం జరుగుతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మక్కాన్‌సింగ్ హాత్ సే హాత్ జోడో కార్యక్రమాలు ప్రతి రోజు ఒక డివిజన్‌లో ఆ డివిజన్‌కు సంబంధించిన కార్యకర్తలను, నాయకులను సమీక్షిస్తూ ముఖ్యంగా మహిళా కార్యకర్తలను సమీకరిస్తూ పార్టీ గురించి చెపుతూ టిఆర్ఎస్–బిఆర్ఎస్ పాలనలో జరుగుతున్న లోపాలు ప్రజలకు వివరిస్తూ మక్కాన్‌సింగ్ కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకు వెళ్తున్నారు. ఈ సారి గెలుపే ప్రధాన లక్ష్యంగా ఆచి తూచి అడుగులు వేస్తూ కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. ఇక టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రామగుండం సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఈ సారి కూడా వరుస విజయం కోసం తహ తహ లాడుతున్నాడు. పార్టీ తరుపున ప్రచారంలో ఇప్పటికే ముందస్తుగా నడిపిస్తున్నారు. పట్టణంలో ఎక్కడా చూసినా కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారంలో ఉన్నారు. అయితే అన్ని హంగులతో ప్రణాళికలతో ముందుకు పోతున్నారు. పార్టీ ఆదేశాలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నా కెసిఆర్ సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రజల జాబితాను ఇప్పటికే సిద్ధం చేసి ముందుకు నడిపిస్తున్నారు. అయితే రామగుండంలో ఈ మూడు జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్ పార్టీ, భాజాపా, బిఆర్ఎస్ మూడు ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అంతర్గత సమస్యల పరిణామాలతో భాజాపా ఇంకా తెరపైకి రావడం లేదు. మరికొంత సమయం ఆగినప్పటికీ రామగుండంలో మూడు ప్రధాన పార్టీలు అవసరమైతే ఒక బలమైన స్వతంత్ర అభ్యర్థి కూడా ఎన్నికల బరిలో ఉండే అవకాశాలు ఉన్నాయి. మొత్తం మీద ఎన్నికల వేడి రామగుండంలో మొదలైందని చెప్పవచ్చు.

# మంత్రి కేటీఆర్ చొరవతో పలు గ్రామాలకు గోదావరి జలాలు





## - కాల్వ పనులను పరిశీలించిన ప్రజాప్రతినిధులు నేతలు

**తంగళపల్లి, ప్రభాతవార్త :** మరో మూడు నెలల్లో మంత్రి కేటీఆర్ చొరవతో తంగళపల్లి మండలంలోని పలు గ్రామాలకు గోదారి జలాలు అందనున్నాయని స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు పేర్కొన్నారు. ఈ మేరకు ఇల్లంతకుంట మండలంలోని దాచారంలో జడ్పిటిసి భర్త పూర్మాని లింగారెడ్డి, ఇరిగేషన్ అధికారుల, స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు కాల్వ పనులను పరిశీలన చేశారు. దాచారం గ్రామంలో ముగ్గురు రైతుల వ్యవసాయ భూమిలో నుండి కెనాల్ వెళ్తుండగా రైతులతో మాట్లాడి కెనాల్ పనులను సవ్యంగా జరిగేట్లు చొరవ తీసుకున్నారు. మంత్రి కేటిఆర్ సహకారంతో మరో మూడు నెలల్లో చిన్నలింగాపూర్, బాలమల్లుపల్లె, రామన్నపల్లె, అంకుసాపూర్ గ్రామాలకు నీళ్ల వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు సీతారామాంజనేయులు, దాచారం ఎంపిటిసి తిరుపి, సర్పంచులు ఎల్లయ్య, నీరజ, పర్శరాం, రంగయ్య, లత తిరుపతిరెడ్డి, అవినాష్, ఎంపిటిసిలు కనకలక్ష్మి లక్ష్మారెడ్డి, బైరినేని రాము, తెరాస నాయకులు కర్నే బాలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మోతె మహేష్ యాదవ్, శాగ దేవేందర్, గొడిసెల తిరుపతి, శోభన్‌బాబు, దేవయ్య, గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా రూ.32,830 కోట్ల టర్నోవర్

## - గత ఏడాదిపై 23శాతం వృద్ధి - సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి 2022–23 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యదికంగా 32,830 కోట్ల రూపాయల అమ్మకాలను సాధించి రికార్డు సృష్టించిందని సంస్థ సిఅండ్ ఎండి ఎన్.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో సాధించిన 26,619 కోట్ల రూపాయల టర్నోవర్‌పై 23శాతం వృద్ధిని నమోదు చేయడం విశేషమని ఆయన తెలిపారు. తెలంగాణ ఏర్పాటు ముందు 2013–14లో సింగరేణి సాధించిన 12వేల కోట్ల టర్నోవర్‌తో పోల్చితే 173శాతం అధికమని,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సింగరేణి సాధించిన ప్రగతికి ఇది నిదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు 50 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి మాత్రమే ఉండగా, సిఎం కెసిఆర్ దిశా నిర్దేశంలో 10 కొత్త గనులను ప్రారంభించుకోవడంతో పాటు సింగరేణి థర్మల్, సోలార్ విద్యుత్ రంగాల్లో కూడా ప్రవేశించడంతో ఈ అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. బొగ్గు అమ్మకాల్లో 25శాతం, విద్యుత్ అమ్మకాల్లో 13శాతం వృద్ధిని సాధించినట్లు తెలిపారు. సమష్టి కృషితో పని చేస్తూ సంస్థను ఇదే విధంగా ముందుకు నడిపించాలని అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నేతలను ఆయన కోరారు.



# కంటిన్యూస్ మైనర్‌పై వీడియో కాన్ఫరెన్స్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్, పా ఎన్.బలరాం, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె శ్రీనివాస్ సోమవారం ఆర్జీ 1, 2, ఎఎల్‌పి, కొత్తగూడెం, మణగూర్ ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్ చేపట్టారు. కంటిన్యూస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై ఈ సందర్భంగా వారితో సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్జీ 2 నుంచి జిఎం ఎ.మనోహర్, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, గ్రూప్ ఇంజనీర్ చంద్రశేఖర్ తదితరులున్నారు.

# ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్
## - రామగుండంలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సోమవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హాజరై ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కరని, ఆయన అన్ని వర్గాలకు సమాన హక్కులను కల్పించే విధంగా రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. అంబేద్కర్ ప్రతీ ఒక్కరికి స్ఫూర్తి ప్రదాత అని, అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి, అంతర్గాం జడ్పిటిసి ఆముల నారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు సొమారపు అరుణ్ కుమార్, కార్పొరేటర్లు మోదాం శ్రీనివాస్, కన్నూరి సతీష్ కుమార్, మహంకాళి స్వామి, సలీం, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంపల్లి సతీష్, మైస రాజేష్, రామగుండం హౌసింగ్ బోర్డు అధ్యక్షుడు శ్రీనివాస్, విగ్రహ దాత ఆరుముళ్ల శ్రీనివాస్, అశోక్, నారాయణ తదితరులున్నారు.

# పదోతరతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన డిఈఓ



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండల కేంద్రంలోని పదోతరగతి పరీక్ష కేంద్రాన్ని సోమవారం జిల్లా విద్యాధికారి మాధవి తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. 103 విద్యార్థులు ఉండగా ఒక విద్యార్థికి పరీక్షకు హాజరు కాలేదని అనిత తెలిపారు. డిఈవో వెంట ఎంపీఓ అనిల్‌రెడ్డిలతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

# రవాణాశాఖ వార్షిక లక్ష్యం రూ. 345 కోట్లు

## - ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 2023 - 24 వార్షిక ఆదాయ లక్ష్యాన్ని రూ. 345 కోట్లు నిర్ధేశించినట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉప రవాణా కమీషనర్ మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. రవాణా శాఖ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రాజు, రాష్ట్ర వ్యాప్త రవాణా శాఖ అధికారులతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా రవాణా శాఖధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ 2022 - 23 సంవత్సరానికి రూ. 303 కోట్ల ఆదాయాన్ని సాధించినందుకు అధికారులను అభినందించారు. 2023 - 24 సంవత్సరానికి సైతం రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రభుత్వం నిర్ధేశించిన రూ. 345 కోట్ల ఆదాయ లక్ష్యాన్ని చేరుకోవడంలో రవాణా అధికారులందరూ కృషి చేయాలని ఆదేశించారు.

**జిల్లాల వారీగా లక్ష్యం...:** జిల్లాకు రూ. 169 కోట్లు, పెద్దపల్లి జిల్లాకు రూ. 80 కోట్లు, జగిత్యాల జిల్లాకు రూ. 58 కోట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లాకు రూ. 38 కోట్లు మొత్తంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 345 కోట్లు ఆదాయాన్ని నిర్ధేశించినట్లు డిటిసి చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. వాహనదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు ప్రభుత్వం నిర్ధేశించిన ఆదాయ లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేస్తామని చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల రవాణా శాఖ అధికారులు రంగారావు, శ్యామ్ నాయక్, కొండల్ రావుతో పాటు ఎంవీఐలు అల్లె శ్రీనివాస్, గౌస్ పాషా, నాగలక్ష్మి, సిరాజ్, మసూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నగర పాలక సంస్థలో వాహనాల కొనుగోలు జరిగిన అవకతవకలపై విచారణ కోరుతూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో నగర పాలక సంస్థ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మార్కపూరి సూర్య మాట్లాడుతూ రామగుండంలోని అవినీతి పాలక వర్గాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వాహనాల కొనుగోలుకు సంబంధించిన పూర్తి వివరాలతో శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాదుల శివ కుమార్, ఆసాల నవీన్ కుమార్, రాణవేణి సుధీర్ కుమార్, దబ్బెట గోపి క్రిష్ణ, మహమ్మద్ కరీం, వినయ్, అంజి, రాజు, శ్రీను తదితరులున్నారు.

**క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలి...**

నగర పాలక సంస్థకు వాహనాలను సరఫరా చేయకుండానే బిల్లులు పొందిన సంబంధించిన ఎస్‌డిఎస్, టిఎస్ అగ్రోస్ సంస్థలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. ఈ కుంభకోణంలో సహకరించిన సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతుత్సవంలో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ ప్రాంతంలోని మహానీయులను స్మరించుకుంటూ ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని, దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతీ ఒక్కరికి తెలియాలని, మహానీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించిందని, ఈ స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, గొల్ల కురుమలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు

**- పోస్టల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల**

ఓదెల, ప్రభాత వార్త:

మహిళలకు కొత్తగా అతి ఎక్కువ వడ్డీతో మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికేట్ పథకం ప్రారంభం , వృద్ధులకు సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీం నందు పెట్టుబడి 30 లక్షలకు పెంపు, మంత్లీ ఇన్కమ్ స్కీం నందు పెట్టుబడి సింగిల్ ఖాతాకి 9 లక్షలు ఉమ్మడి ఖాతాలకు 15 లక్షలకు పెంపు ఆర్థిక రంగంలో వడ్డీ రేట్లు పెరుగుదల పరిణామాలు చిన్న పొదుపు దార్లకు మేలు చేకూర్చుతున్నాయి. 2023 ఏప్రిల్ త్రైమాసికానికి సంబంధించి పలు పోస్టల్ పథకాలపై వడ్డీ రేట్లను 0.1 శాతం నుంచి 0.7 శాతం వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీని ద్వారా పోస్ట్ ఆఫీస్ వడ్డీ రేట్లు భారీగా పెరిగాయని జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. సేవింగ్స్ ఖాతాపై అన్ని బ్యాంకుల కంటే అతి ఎక్కువ వడ్డీ 4 శాతం వడ్డీలని అందిస్తున్నామని తెలిపారు. ఈ సదావకశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ప్రత్యేక డ్రైవ్ ల ద్వారా కొత్త ఖాతాల ప్రారంభం పాత సేవింగ్స్ ఖాతాల పునరుద్ధరణకు ఏప్రిల్ 1 నుండి 30 ఏప్రిల్ 2023 వరకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# పోషణ్ అభియాన్ పథకాన్ని గర్భినిలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపిపి సరిగొమ్ముల పావని**

ప్రభాతవార్త, ఇల్లందకుంట ః

ఇల్లందకుంట మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో మండల ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పూర్వకాలంలో పెద్దలు తీసుకున్న పోషక ఆహారం వల్ల వాళ్లు ఎలాంటి అనారోగ్యాలకు గురవకుండా ఉన్నారని, కాబట్టి అలాంటి మంచి పోషకాహారాలు తిరిగి ఈ తరానికి అందించడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గర్భిణీ మహిళలకు, అంగన్‌వాడీ సెంటర్‌కు వచ్చే బాలబాలికలకు మంచి పోషకాహారాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం 'పోషణ్ పక్వాడా' పథకాన్ని ప్రవేశ పెట్టిందని దీనిని అందరూ సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, మండల వైద్యాధికారి తులసీదాస్, ఐసిడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, రజిత, ఐకేపి ఏపిఎం రమాదేవి, అంగన్‌వాడీ టీచర్స్ పాల్గొన్నారు.



## సిఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండంలో సబ్ రిజిస్టర్ కార్యాలయంను మంజూరు చేసినందుకు సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చిత్ర పటాలకు రామగుండం నగర యాదవ సంఘం ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల రాజేష్ యాదవ్, గండు తిరుపతి యాదవ్, గుండబోయిన వెంకన్న యాదవ్, వేల్పుల మల్లయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్‌లో డ్రైవర్లుగా గత 20 ఏళ్ల నుంచి పని చేస్తున్న సిఐటియు మాజీ అధ్యక్షులు రవి, మాజీ ప్రధాన కార్యదర్శి ఉదయ్, ఫారీద్, శ్రీనివాస్, మల్లేష్, సలీం, బాలాజీ, సంతోష్, ఓదెలు, సురేందర్, రవి కుమార్, మల్లేష్, చరణ్‌లు కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహంకాళి స్వామి, దేవేందర్ రెడ్డి తదితరులున్నారు.

## పదోతరగతి విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసిన బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :


ఏడు మండల కేంద్రంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షలు రాస్తే విద్యార్థులకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ పెన్నులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళం మండల అధ్యక్షుడు బింగి రాజు,ఎంఈవో కవిత,ఎస్ఎంసి చైర్మన్ శ్రీశైలం,బోయిన సత్యం,పిట్టల నరేష్,బత్తిని మహేష్,నాగరాజు,నక్క కార్తీ,గుర్రాల సాగర్లు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా మొదటి రోజు పదవ తరగతి పరీక్ష

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రంలో మొదటి రోజు పరీక్ష సోమవారం ప్రశాంతంగా జరిగింది. మండలంలోని పదవ తరగతి విద్యార్థుల కోసం దరియాపూర్ మోడల్ స్కూల్‌లో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయగా, ఈ కేంద్రంలో మొత్తం 225 మందికి గాను 224 మంది మొదటి రోజు పరీక్ష రాశారని ఇన్‌ఛార్జి ఎంఇఓ పల్లె పాటి సంపత్ రావు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా కొమురయ్య, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌గా శ్రీనివాస్‌తోపాటు



12 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేషన్ విధులు నిర్వర్తించారని తెలిపారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ హన్మంతు బృందం పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. కాగా పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్ విధించి బందోబస్తు చేపట్టారు.

## మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేసిన ఆలయ ఫౌండేషన్ సభ్యులు

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**



ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి తన తండ్రి స్మారకార్థం ఏర్పాటు చేసిన ఉచిత కంటి ఆసుపత్రిని ఈ నెల 10న ప్రారంభించేందుకు ఏర్పాటు జరుగుతున్నాయి. ఈ మేరకు ఆలయ ఫౌండేషన్ సభ్యులు పరికిపండ్ల రాము సుల్తానాబాద్‌కు వచ్చి పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లును ఆయన స్వగృహంలో సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను అందజేసి ఆసుపత్రి ప్రారంభోత్స వానికి ఆహ్వానించారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ నివాసంలో ఆసుపత్రిలో ప్రారంభోత్స వ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుల్తానాబాద్ ఆలయ ఫౌండేషన్ ఇన్‌ఛార్జి బొల్లి నగేష్, అడిచర్ల స్వతంత్ర కుమార్, తిట్ల రమేష్‌బాబు, పి.క్రిష్ణమూర్తి, ఐత శివ కుమార్, మహేష్ పటేల్, పరికిపండ్ల సుమంత్, బొల్లు రమేష్ తదితరులున్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో మొదటి రోజు సోమవారం పది పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్ష కేంద్రంలో 178 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారు. పరీక్ష కేంద్రంలో సిసి కెమరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## జూలపల్లి సర్పంచ్‌కు ఘనంగా సన్మానం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ పంచాయతీ అవార్డు పొందిన సందర్భంగా సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్‌ను ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు పెరటి రాంరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు అబ్బెంగుల కొమురయ్య, క్యాషియర్ మందల రాజిరెడ్డి, సభ్యులు పెరటి రెడ్డి భాస్కర్ రెడ్డి, ఆడేపు రమేష్, అబ్బెంగుల ఓదెలు, మద్దూరి రాజయ్య, చొప్పరి చంద్రయ్య, అల్లి సురేష్, దండెపల్లి రవి, అడపు సమ్మయ్య, బొడిగె సత్యనారాయణ, దొమ్మేటి సతీష్, సుబ్బారావు, ఎండి.తాజ్‌బాబా, గడ్డం చన్ని మధునయ్య, ముక్కెర మల్లేష్ తదితరులున్నారు.

## ప్రశాంతంగా జూడిషియల్ మినిస్టియల్ సబార్డినేటర్ పరీక్షలు

**రామగిరి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త**

మండలంలోని మంథని జెఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ప్రశాంతంగా తెలంగాణ జుడిషియల్ మినిస్ట్రియల్ అండ్ సబార్డినేటర్ సర్వీసు పరీక్షలు జరిగాయి. మొత్తం మూడు సెషన్స్‌లలో పరీక్షలు నిర్వహించగా మొదటి సెషన్స్‌లలో 76మంది, రెండోవ సెషన్స్‌లలో 76మంది, మూడోవ సెషన్స్‌లలో 63మంది హాజరై పరీక్షలను రాశారు. అదే విధంగా మొత్తం మూడు సెషన్స్‌లలో 312మందికి గాను 215మంది హాజరై పరీక్షలు రాశారని ప్రిన్స్‌పాల్ బి.విష్ణువర్ధన్ తెలిపారు. కాగా ఈ పరీక్షల నిర్వహణను మంథని సబ్ జూనియర్ జడ్జి భారతి పర్యవేక్షించారు.

## వివిధ కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం విరుద్ధం

### -గిరిజన జాతీయ నాయకులు

**రామగిరి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త**



బోయ, కైతలంబాడ, మత్తుర, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం రాజ్యాంగ విరద్ధమని దీనిని వేంటనే విరమించుకోవాలని జాతీయ జాతీయ అధ్యక్షులు పీవీ రమణ, హరీరామ్, జాతీయ ఉపాధ్యక్షులు గోళ్ళ రమేష్, తెలంగాణ రాష్ట్రా ఉపాధ్యక్షులు బానోతు కర్ణ నాయక్‌లు అన్నారు. వివరాలల్లోకి వేళ్ళితే ఆదివారం రాత్రి హైదరాబాద్ మల్లాపూర్‌లోని అంబేద్కర్ భవనంలో రెండు తెలుగు రాష్ట్రాల నాయకులు సమావేశమైయ్యారు. ఈసమావేశంలో ముఖ్య అతిథులుగా జాతీయ అధ్యక్షులు పీవీ రమణ, ప్రధాన కార్యదర్శి హరీరామ్‌లు పాల్గోన్నారు. ఈసందర్బంగా వారు బోయ, కైతలంబాడ, మత్తుర, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంకు రాష్ట్రా అసెంబ్లీలో తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఇది రాజ్యాంగ విరుద్దమన్నారు. కొత్తగా ఎస్టీ జాబితాలో చేర్చాలని చూస్తున్న పలు కులాలు ఎస్టీ కులాలకంటే ఆర్థికంగా ఎదుగుదలలో ఉన్నాయని వాటిని ఇందులో చేర్చడం వల్ల ఎస్టీలు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తీర్మాణంను వెనక్కు తీసుకోవాలన్నారు. వారు డిమాండ్ చేసినట్టు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గోళ్ళ రమేష్, తెలంగాణ రాష్ట్రా ఉపాధ్యక్షులు బానోతు కర్ణ నాయక్‌లు సోమవారం తెలిపారు. అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల నాయకులతో గోళ్ళ రమేష్, బానోతు కర్ణ నాయక్‌లు వేరుగా సమావేశమైయ్యారు. ఈసమావేశంలో వారు 1965లో ఏర్పాటు చేసిన లోకూరు కమీటి పై కులాలు రాజ్యాంగ ప్రకారం వెనుకబాటుతనం లేనివారని నిర్ధారించారించే వారిని ఎస్టీ జాబితాలో చేర్చాలేదన్నారు. ప్రసుత్తం వారిని ఎస్టీ జాబితాలో చేర్చుతామని సక్రియను ప్రారంభించడం రాజకీయ నాయకుల స్వార్థంకేనని అన్నారు. దీనిపై గిరిజన బిడ్డల్లో ఆవగాహన కల్పించి జాతీయ ఎస్టీ కమీషన్ దృష్ఠఖజ తీసుకెళ్ళి గిరిజనులకు అన్యాయం జరుగకుండా పోరాటలకు సిద్దమని తీర్మానించారు. అదే విధంగా గిరిజనులకు అన్యాయం జరుగకుండా నిరంతరంగా జాతీయ నాయకుల ఆధ్వర్యంలో పోరాడటమే తమ లక్ష్యమని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గోళ్ళ రమేష్, తెలంగాణ రాష్ట్రా ఉపాధ్యక్షులు బానోతు కర్ణ నాయక్‌లు పేర్కోన్నారు.




## జెడ్పీ చైర్మెన్ తమను దూషిస్తున్నాడని మంత్రికి ఎంపిపి ఫిర్యాదు

**రామగిరి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త**



రామగిరి మండల ఎంపిపి ఆరేళ్ళి దేవక్క సోమవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరిష్ రావును కలిశారు. ఈసందర్బగా ఎంపిపిగా గెలిచిన కాలంనుంచి తనను అనేక విధాలుగా జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్, అనుచరుడు సత్య నారాయణలు ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, దూషిసు ్తన్నాడని ఫిర్యాదు చేశారు. అదే విధంగా పలువురు తమ అనుచరులు మహిళ ఎంపిపి అని చూడకుండా సామాజిక మాధ్యమాల్లో పిచ్చిరాతల పోస్టులు పెడుతున్నారని దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అలాగే ఎంపిపి ఎన్నిక సమయంలో పలువురు ఎంపీటీసీలకు మద్దతుకు ఖాళీ చెక్కులు ఇవ్వమన్నారని, అదే విధంగా కాంగ్రేస్ నుంచి వచిన్న ఎంపిటీసీ ప్రసుత్త వైస్ ఎంపిపికి కూడా మద్దతుకు రూ.10లక్షల రూపాయాలను ఇవ్వాలని చెప్పడంతో భూమి అమ్ముకొని ఇవ్వడం జరిగిందని తెలపడం జరిగిందన్నారు. ఈక్రమంలో ఇటీవలే వర్గపోరులో తమను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా ఎంపిపి ఎన్నిక సమయంలో పలువురుకి ఇచ్చిన ఖాళీ చెక్కులతో చెక్ బౌన్స్ కేసులను వేయించారని దీనిపై మాట్లాడటంకు పిలిచిన జెడ్పీ చైర్మెన్ దూషించాడని పేర్కోనడంతో పాటు తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని, గత కొద్ది రోజులుగా తమపై తదితర జరిగిన విషాయాలను వినతిపత్రం పొందుపర్చి ఫిర్యాదులో విన్నవించినట్టు ఎంపిపి దేవక్క పేర్కోన్నారు.

## విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుంటాం

### -సూరయ్యపల్లి గ్రామస్తులు

**మంథని, ఏప్రిల్ 03, ప్రభాతవార్త**

నేడు సూరయ్యపల్లి ఎక్స్‌రోడ్డు వద్ద అనుమతి లేని విగ్రహ ఆవిష్కరణను అడ్డుకుంటామని విగ్రహం ఆవిష్కరించనున్న నాయకులకు, అధికారులకు ప్రకటనలో సోమవారం తెలిపారు. గ్రామస్తుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా అధికార పార్టీ నాయకుడు విగ్రహంను ఆవిష్కరింస్తే ఊరుకునే ప్రసక్తి లేదని హెచార్చంచారు. అంబేద్కర్ విగ్రహం పెట్టాలని నిర్ణయింస్తే దానిని కాదని, అదే స్థలంలో అనుమతి లేని విగ్రహం పెట్టడంపై మడ్డిపడ్డారు. పోలీసులు కూడా ఇక్కడ విగ్రహలు పెట్ట వద్దని, పెట్టివారిని బైండోవర్ చేసిన కూడా మళ్ళీ విగ్రహ ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయడంపై అధికారుల అలసత్వంపై విమర్శలు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే నేడ ఆవిష్కరణ అడ్డుకోవడంలో ఎవరికైన హాని జరిగితే దానికి పూర్తి బాధ్యత అధికారులే వహించాల్సి ఉంటుందని సూరయ్యపల్లి గ్రామస్తులు ప్రకటనలో హెచ్చారించారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ది చెప్పాలి : ప్రవీణ్

**మంథని, ఏప్రిల్ 03, ప్రభాతవార్త**



ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలకు బుద్ది చెప్పాలని మండల యువ జన కాంగ్రేస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ సోమవారం అన్నారు. సోమవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈప్రకట నలో కేంద్ర ప్రభుత్వం పెంచిన టోల్‌టాక్స్ వాహనదారులపై పెనుభారం పడుతుందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసీ చార్జీలతో ప్రజలు ఆర్టీసీ బుస్సులు ఎక్కాలంటే కష్టలు పడుతున్నారని మడ్డిపడ్డారు. వేంటనే ఈ పెంచిన వాటిని తగ్గించాలని డిమాండ్ చేశారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ది చేస్తారని మండల యువజన కాంగ్రేస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ హెచ్చారించారు.

# హనుమాన్ జయంతికి వేళాయే..!

**- నేటి నుండి కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి**

**- వేలాదిగా దీక్షలు స్వీకరించిన అంజన్న భక్తులు**

**- భక్తుల రాకతో కొండగట్టుకు కొత్త శోభ**



**మల్యాల, ప్రభాత వార్త:**

కొలిచే భక్తుల కొంగు బంగారం, ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలకు ముస్తాబయింది. నేటి నుండి ఈనెల 7 వరకు జరిగే ఉత్సవాల సందర్భంగా వేల సంఖ్యలో భక్తులు తరలి రానున్న సందర్భంగా ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేశారు. చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టులో హనుమాన్ దీక్షలుస్వీకరణ, మాల విరమణ చేయడం ఇక్కడ ఆనవాయితీ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రమే కాకుండా పొరుగు రాష్ట్రాల నుండి కూడా హనుమాన్ దీక్ష స్వాములు కొండగట్టులో జరిగే జయంతి సందర్భంగా వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారి సన్నిధిలో తమ మాల విరమణ చేసుకుంటారు. అంతేకాకుండా తమ కోరికలను తీర్చాలని వేడుకుంటూ తమ సమస్యలను తొలగించాలని కోరుకుంటూ 11 రోజులు, 21 రోజులు, 41 రోజులు హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు కూడా తమ మాల విరమణ కార్యక్రమాలు కూడా కొండగట్టుకు వచ్చి స్వామివారి సన్నిధిలో మొక్కులు చెల్లించి మాల విరమణ చేసుకుంటున్నారు. కొండగట్టులో ప్రతి ఏటా రెండు జయంతులు నిర్వహించడం అందులో చిన్న జయంతి అనంతరం అధికారికంగా పెద్ద హనుమాన్ జయంతిని నిర్వహించడం జరుగుతుంది. గత రెండేళ్ళ క్రితం కరోనా సమయంలో ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో కూడా రామస్థూపం శంఖుస్థాపన చేసి లోక కళ్యాణార్థం కొండగట్టులోనే రాష్ట్ర నలుమూలల హనుమాన్ నామస్మరణ చేయాలని అఖండ హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని 41 రోజులు నిర్విరామంగా చేపట్టారు. మహిమాన్విత శక్తి గల అంజన్న ఆలయంకు సాధారణ భక్తులే కాకుండా తమ కోరికలను తీర్చే అంజన్న వద్దకు ఎందరో అధికారులతో పాటు న్యాయ మూర్తులు, మంత్రులు, ముఖ్య మంత్రులు కూడా స్వామివారి ఆశీస్సులకు కొండగట్టుకు తరలివస్తారు. కొండపైన జయంతి సందర్భంగా వేల సంఖ్యలో హనుమాన్ దీక్ష రాక సందర్భంగా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు. క్యూలైన్లు, మాల విరమణ మండపం, కేశ ఖండనం వద్ద పటిష్టమైన భారీ కేడ్లు భక్తులకు అందుబాటులో చలివేంద్రంతోపాటు ప్రసాదం, మాల విరమణ టికెట్లు కౌంటర్లను కూడా ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్పి భాస్కర్, ఎమ్మెల్యే రవి శంకర్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాల విజయవంతం కోసం అధికారులకు ప్రత్యేక బాధ్యతలను అప్పగించారు. అంతేకాకుండా ఆలయ పరిసరాలలో చలువ పందిళ్ళు, కొత్త కొనేరులో ఎప్పటికప్పుడు నీటిని శుభ్రపరుచుట, పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయడమే కాకుండా భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సుమారు 800 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా ఇప్పుడున్న సిసి కెమెరాలకు తోడుగా అదనంగా ముఖ్యమైన స్థలాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ఏర్పాట్లను చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. అంతేకాకుండా పోలీసులకు అధికారులకు మధ్య ఎప్పటికప్పుడు సమాచారాన్ని చేరవేసేందుకు ఏర్పాట్లను కూడా వెలువంటే చేపట్టేందుకు గాను వాకీటాకీలను వినియోగిస్తున్నారు.

**- కొండపైకి చేరుతున్న దీక్ష స్వాములు**

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాలలో దీక్షలు స్వీకరించిన భక్తులు తమ మాల విరమణకు కొండగట్టు అంజన్న సన్నిధికి చేరుకుంటున్నారు. అనేక మంది దీక్ష స్వాములు పాదయాత్రల ద్వారా జై శ్రీరామ్, జై హనుమాన్ నామస్మరణలతో కొండపైకి వస్తున్నారు.

## కొత్తపల్లిలో ఎస్ఎస్‌సి 2005 - 2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట జడ్‌పిహెచ్ఎస్ కొత్తపల్లి ఎస్ఎస్‌సి 2005 - 2006 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాకాల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు 32 మంది గాను 24 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ బ్యాచ్‌లో విద్యార్థులందరూ బాగా స్థిరపడి ఉన్నత స్థానంలో ఉన్నట్లు తెలిపారు. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగాల్లో నలుగురు సాఫ్ట్‌వేర్ మిగతావారు బిజినెస్ రంగంలో స్థిరపడ్డారు. దాదాపు 17 సంవత్సరాల క్రితం ఈ పాఠశాలలో చదివి అప్పుడు వారికి విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులందరిని స్మరించుకుంటూ వారిని ఘనంగా శాలువాలు మెమెంటో తో సత్కరించారు. విద్యార్థులు మాట్లాడుతూ..... మేము మాకు తోచిన విధంగా పాఠశాల అభివృద్ధిలో పాలుపంచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, వేణుగోపాల్, మూస విజయ లక్ష్మి, సుధారాణి వేణు, మాధవి, రేష్మ, సరోజన, రామకృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులందరూ ఉపాధ్యాయులతో ఉన్నటువంటి అనుభవాన్ని పాలుపంచుకుని గత స్మృతులను స్మరించుకున్నారు. సుదీర్ఘకాలం తర్వాత ఒకే వేదికపై అందరూ కలుసుకుని అప్యాయ పలకరింపులతో సరాదాగా సంతోషంగా గడిపారు.

## చెరువులో చేపలు పడుతున్న ఇప్పలపల్లి వారిని అడ్డుకున్న చల్లూరు మత్స్యకారులు

**- ఇరువర్గాల మధ్య ఘర్షణ**

**- చల్లూరు వారిపై పోలీసుల లాఠీచార్జ్జీ**



**వీణవంక, ప్రభాత వార్త:**

చెరువులో చేపలు పడుతున్న ఇప్పలపల్లి వాసులను తమకు భాగస్వామ్యం ఉందని చల్లూరు మత్స్యకారులు అడ్డుకోవడంతో ఇరువర్గాలు మధ్య పరస్పర తోపులాట జరగడంతో చల్లూరు వారు అక్కడి నుండి చేపల వ్యాన్ లను వెళ్ళకుండా రహదారిని అడ్డుకోవడంతో పోలీసులు చేరుకుని వాధించిన వారు వినకపోవడంతో లాఠీ చార్జ్జి చేయగా స్వప్ప గాయాలైనా సంఘటన సోమవారం మండలంలోని చల్లూరు గ్రామంలో జరిగింది. వివరాల ప్రకారం..... చల్లూరు పంచాయతీ పరిధిలో ఇప్పలపల్లి ఉండేది. ఇప్పలపల్లిలో పెద్ద చెరువు కలదు. పై రెండు గ్రామాల వాసులు చేపలు పెంపకం భాగస్వామ్యంతో నడుస్తుంది. ఇప్పలపల్లి పంచాయతీ వేరుకావడంతో చెరువును ఆ రెండు గ్రామాల వేర్వేరు సహకార సంఘాలు చేసుకున్నారు. చల్లూరు వారికి హక్కు లేదనడంతో కోర్టు దాకా వెళ్ళడం జరిగింది. గత 3 సంవత్సరాల నుండి చేపలు పట్టుకోవడంతో తరచుగా ఘర్షణలు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి నుండే ఇప్పలపల్లి వాసులు చేపలు పడుతుండడంతో సమాచారం అందుకుని మాకెందు తెలుపలేదని అడ్డుకోవడంతో పోలీసులతో లాఠీ చార్జ్జి జరిగిందని, 60 సంవత్సరాల నుండిచెరువును కాపాడమని మాకు భాగస్వామ్యం వచ్చే దాకా వదిలి పెట్టేది లేదని చల్లూరు మత్స్యకారులు తెగేసి చెప్పారు.

**- బాధితులను ఫోన్‌లో పరామర్శించిన ఈటల**

వీణవంక మండల చల్లూరు గ్రామానికి చెందిన మత్స్యకారులు పోలీసుల లాఠీ చార్జ్జీలో గాయపడ్డ సమాచారం అందుకున్న ఈటల రాజేందర్ ఫోన్‌లో బాధితులను పరామర్శించారు.

## అంగన్‌వాడీలో ఆరోగ్యవంతమైన చిన్నారులకు బహుమతులు



**మల్యాల, ప్రభాత వార్త:**

ఆరోగ్యవంతమైన జీవితానికి సిరి ధాన్యాలు ఎంతో ఉపయోగపడతాయని మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, మల్యాల అంగన్‌వాడీ సిడిపిఓ నర్సింగ్ రాణి అన్నారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సోమవారం మల్యాల సెక్టార్ పరిధిలోని మల్యాల, రాంపూర్, పోతారం, ఒలాపూర్, గొల్లపల్లి, మద్దుట్ల, రాంపూర్, రాజారం గ్రామాలలో సంపూర్ణ ఆరోగ్యంపై చిరుధాన్యాలు, పండ్లు, ఆకుకూరలపై తల్లులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఆటపాటలతో విద్య నేర్చుకుంటున్న పిల్లలకి సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉన్న చిన్నారులను గుర్తించి బహుమతులను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, ఐసిడిఎస్ మల్యాల సెక్టార్ సూపర్‌వైజర్ రాజశ్రీ, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో 100 శాతం విద్యార్థులు హాజరు

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభమై 12 గంటల 30 నిమిషాలకు ముగిసాయి. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా 265 మందికి 265 మంది పరీక్షలకు హాజరైన్నారు. ఓదెల మోడల్ స్కూల్‌లో 140 మంది, పొత్కపల్లి జడ్‌పిహెచ్ఎస్‌లో 83 మంది, కొలనూర్ జడ్‌పిహెచ్ఎస్‌లో 42 మంది విద్యార్థులు పరీక్షలకు 100 శాతం హాజరయ్యారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రంలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన సిటింగ్ అరెంజ్‌మెంట్స్, నెంబరింగ్, త్రాగునీటి వసతి, యూరినల్స్, డ్యూల్ డెస్క్ ఏర్పాట్లు, ఇతర అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. పరీక్ష నిర్వాహకులు ఓదెలలో మిడిదొడ్డి సమ్మయ్య, పొత్కపల్లిలో ఎండి. జావిద్, కొలనూర్‌లో రాధాస్వామి పరీక్షలు నిర్వహించారు.

## మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీకి బయలుదేరిన సిఐటియు రైతు సంఘం నాయకులు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీలో పాల్గొనడానికి ఛలో ఢిల్లీకి సిఐటియు, తెలంగాణ రైతు సంఘం నాయకులు సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు చెల్పూరి రాములు మాట్లాడుతూ.... ఈనెల 5న ఢిల్లీలో ఆల్ ఇండియా రైతు సంఘం ట్రేడ్ యూనియన్ ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్వామినాథం కమిషన్ సిఫార్సుల అమలు చేస్తానని చెప్పి కనీస మద్దతు ధరల చట్టం అమలు చేస్తామని కార్మిక వర్గానికి రైతాంగానికి అండగా ఉంటామని చెప్పి తిరిగి అధికారంలోకి వచ్చాక రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు అనుసరిస్తుందని అన్నారు. తన మిత్రులు అంబానీ, అదాని లకు దేశ సంపదను దోచి పెడుతూ రోజు రోజుకు గ్యాస్, పెట్రోల్ నిత్యావసరాల ధరలను పెంచుతూ దేశ ప్రజలు ముఖ్యం కాదు మా ప్రభుత్వానికి అంబానీ, ఆదాని మాత్రమే ముఖ్యం అనే విధంగా వ్యవహరిస్తున్న విధానాలకు నిరసనగా ఢీల్లీలో మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీలో పాల్గొనడానికి బయలుదేరినామని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం అశోక్, కొప్పుల శంకర్, సంపత్ రావు, వాసుదేవ్, రాజనర్స్, శోభన్, తిరుపతి, సమ్మయ్య, శ్రీనివాస్, రమేష్, రాజులతో పాటు 60 మంది బయలుదేరి వెళ్ళారు.

## ప్రశాంతంగా మొదలైన టెన్త్ పరీక్షలు

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలంలో టెన్త్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని మల్యాల, రామన్నపేట, తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఉండగా మొత్తం 498 విద్యార్థులకు ఒకరు మినహ 497 మంది పరీక్షలకు హాజరైనట్లు మండల విధ్యాధికారి శ్రీనివాస్ తెలిపారు. ఇందులో మల్యాల పరీక్ష కేంద్రంలో 210 మంది పరీక్షకు హాజరు కాగా ఒకరు గైర్హాజరయ్యారు. మిగిలిన రామన్నపేటలో 147, తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలలో 140 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని ఆయన వివరించారు.

# కనుల పండగ చిరుతల రామాయణం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వారాంపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ చిరుతల రామాయణం భజన మండలి ఆధ్వర్యంలో గత మూడు రోజు లుగా జరుగుతున్న చిరుతల రామా యణం కన్నుల విందుగా జరిగింది. అందులో భాగంగా చివరి రోజు కావడంతో సోమవారం శ్రీరాముని పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారాములకు పట్టాభిషేకం కడుతూ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేషధారం ధరించిన సీతకు గ్రామ మహిళలు నూతన వస్త్రాలు పెట్టి ఒడి బియ్యం పోశారు. అనంతరం పివిసి బ్రిక్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాసం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ జట్టి దేవన్న, ఉపసర్పంచ్ రమేష్, వార్డు



సభ్యులు గ్రామస్థులు, మహిళలు మండలి సభ్యులు తదితరులు చిరుతల రామాయణ భజన పాల్గొన్నారు.

## మీకోసం ఫౌండేషన్ చైర్మన్ కోడూరు మహేష్‌కు జాతీయస్థాయి నంది అవార్డు ప్రధానం




**ఎలిగేడు,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలో మీకోసం ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతోమందికి చేయూతనిస్తూ సామాజిక సేవలు అందిస్తున్నందుకు గుర్తుగా జాతీయస్థాయి మహానంది అవార్డును హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ కళామందిర్లో తెలుగు వెలుగు మహాసభ అధ్యక్షుడు రాజ్‌కుమార్ నేతృత్వంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత శ్రీ శాంతి కృష్ణ ఐఏఎస్ అధికారి రామలింగం చేతుల మీదుగా అందుకున్నారు. మహానంది జ్ఞాపకతో పాటు సర్టిఫికెట్ శాలువాతో సన్మానించారు. మహానంది అవార్డు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోలోజు భాస్కరాచార్యులు, జలమండలి అధికారి మోహన్, రమేష్, మదన్మోహన్ ఆచార్య మోహన్‌రావు, రాజమౌళిలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో 10వ తరగతి పరీక్షలు

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలంలో పదవతరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ప్రారంభయ్యాయి. విద్యార్థులు ఎనిమిది గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోని అనుమతించారు. మండలంలో మొత్తం 306 విద్యార్థులు ఉండగా కాల్వశ్రీరాంపూర్ సెంటర్‌లో 214 పెగడపల్లిలో 46 మంది విద్యార్థులు కూనారంలో 46 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. పరీక్ష కేంద్రంలో వద్ద 144 సెక్షన్ విధించారు. కాల్వశ్రీరాంపూర్ పరీక్ష కేంద్రాన్ని ఎస్సై రాజవర్ధన్ పరిశీలించి, ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. కాల్వశ్రీరాంపూర్‌లో పరీక్ష రాసే విద్యార్థులకు జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, సర్పంచ్ ఆడెపు శ్రీదేవి రాజు పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**కమాన్‌పూర్, ప్రభాతవార్త.** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను కురుమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గోకుల్ నగర్‌లో కురుమ సంఘం భవనం వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా చేయాలని ఆదేశాలు ఇవ్వడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొమురయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు నరిగే మల్లేష్, ఉపాధ్యక్షుడు కోరే బీరయ్య, గౌరవ అధ్యక్షులు కొమ్ము చేరాలు, నాయకులు నరిగే సాయిలు, నీల రాజయ్య, నరిగే కొమురయ్య, గోపు మహేందర్, అమ్మ సమ్మయ్య, నరిగే రాయమల్లు, దయ్యాల రాజయ్య, కొమ్ము చంద్రయ్య, గోపు పర్వతాలు, కొమ్మ పవన్, కొమ్ము చిన్న కుమార్, ఉమ్మల్ల కుమారస్వామి, దయ్యాల రమేష్, కుమార్, సాన సురేష్ తదితరులున్నారు.

## ప్రశాంతంగా పది పరీక్షలు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.** సింగరేణి సెక్టార్ 3 పాఠశాలల సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు పరీక్షలు ఉండటంతో విద్యార్థులు 9 గంటల లోపే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షల నిర్వహణ సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోనికి అనుమతించారు. పరీక్ష కేంద్రాల ఆవరణలో తమ హాల్ టికెట్ నెంబర్లను పరిశీలించుకొని కేటాయించిన రూములకు వెళ్లి పరీక్షలు రాశారు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సింగరేణి పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ విమల, డివో దశరథం అన్ని వసతులు కల్పించారు.



## భట్రాజు సంఘం రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా శ్రీనివాస్ రాజు



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర భట్రాజు సంఘం ఎన్నికలలో రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శిగా కరీంనగర్ పట్టణానికి చెందిన ఈలపంటి శ్రీనివాస్ రాజు సోమవారం ఎన్నిక య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.... తన నియామకానికి సహక రించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంఘ బలోపేతానికి శక్తివంచన లేకుండా నా వంతు కృషి చేస్తానని చెప్పారు. కాగా శ్రీనివాస్ రాజు ప్రస్తుతం రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ వద్ద వ్యక్తిగత సహాయకులుగా పనిచేస్తున్నారు. అంతేకాకుండా గత 30 సంవత్సరాలుగా సాంస్కృతిక, కళా రంగంలో రాణిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. శ్రీనివాస్ రాజు ఎన్నిక పట్ల రాష్ట్రంలోని సాంస్కృతిక సారథి కళాకారులు, అభిమానులు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

## మొదటి రోజు ప్రశాంతంగా జరిగిన పదవ తరగతి పరీక్షలు



**జమ్మికుంట / జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలో ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట మండలంలో మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలు ఉండగా 949 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయాల్సి ఉండగా ముగ్గురు విద్యార్థులు మాత్రం పరీక్షకు హాజరు కాలేదు. 946 మంది ప్రశాంతమైన వాతావరణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష రాశారు. గతంలో 11 పేపర్లు ఉండగా ఈసారి ప్రభుత్వం వాటిని ఆరు పేపర్లకు కుదించి పదవ తరగతి పరీక్షలు నిర్వహించగా మొదటి రోజు కొంత మంది కుదించి పదవ తరగతి పరీక్షలు నిర్వహించగా మొదటి రోజు కొంతమంది విద్యార్థులు టెన్షన్ పడ్డట్లు కనిపించిన చివరకు వారు ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్ష రాసినట్లు ఆయన తెలిపారు. మొదటి రోజు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, బంధువులు పరీక్ష కేంద్రం వద్దకు వచ్చి వారికి ధైర్యం చెప్పి వెళ్ళడం కనిపించింది. మొత్తానికి మొదటి రోజు 10వ తరగతి పరీక్ష ప్రశాంతంగా జరిగింది.

## పోషక ఆహారం తోనే సంపూర్ణ ఆరోగ్యం

**- ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్**



**జమ్మికుంట, ప్రభాత వార్త:** నేటి సమాజంలో పోషక ఆహారం తీసుకోవడం వల్లనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్ అన్నారు. సోమవారం ఇల్లందకుంట మండలంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి సరిగొమ్ముల పావణి వెంకటేష్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆరోగ్య సమాజం కోసం అంగన్‌వాడీల ద్వారా పోషక ఆహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు బాలింతలకు అందిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, ఏవో గుర్రం రజిత, ఎంపివో వెంకటేశ్వర్లు, ఏపిఎం రమాదేవి, వైద్యాధికారి తులసీదాస్, ఐసిడిఎస్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆదానీని కాపాడాలనే లక్ష్యంతో నరేంద్రమోడి

**- బిజెపి పాలనలో పార్లమెంట్ వ్యవస్థ అనిచివేయబడింది**

**- ఆర్థిక సంబందాలు బయటపెట్టినందుకు రాహుల్‌పై వేటు**

**- టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్**



చొప్పదండి ప్రభాతవార్త: ఆదానీని కాపాడాలనే లక్ష్యంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోడి ఉన్నారని బిజెపి పాలనలో పార్లమెంట్ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారై అనిచివేయబడిందని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్‌కుమార్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మండలశాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్‌ల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్‌గాంధీ ఆర్థిక సంబంధాలను బయట పెట్టినందుకే ఆయనపై వేటు బిజెపి వేసిందని ఆరోపించారు. దానిని ఉపసంహరించుకోకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు. రాజ్యాంగ వ్యవస్థలో ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలచేత ఎన్నుకోబడిన పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ అని దేశంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించినందుకే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పురం రాజేశం, నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, గుర్రం రమేష్ గౌడ్, కొత్తూరి మహేష్, మునిగాల రాజేందర్, గోల్లె సంపత్, పెద్ది రాజేందర్, ఈర్ల స్వామి, భీమయ్య, జాడి రాజు, సంబోజి సునిల్, నిజానపురం చందు, నల్లాల అఖిల్, దుర్గం చరణ్‌తేజ్, బండారి రాజేష్, బత్తిని తిరుపతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అద్యక్షునిగా మహేశుని మల్లేశం



చొప్పదండి ప్రభాతవార్త: లయన్స్ క్లబ్ నూతన అద్యక్షునిగా చొప్పదండి పట్టణానికి చెందిన మహేశుని మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు సభ్యులందరూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యదర్శిగా దూస రాము, కోశాధికారిగా రాజేష్‌పవార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చొప్పదండి అధ్యక్షులు నలుమాచు సుధాకర్, కార్యదర్శి గొల్లపల్లి నరేష్, కోశాధికారి పెద్ది మురళికృష్ణ, మోర భద్రేశం, కొల్లూరి ఆనందం, వల్లాలక్రిష్ణహరి, పెద్ది లక్ష్మీకాంతం, కొల్లూరి జితేందర్, తొడుపునూరి లక్ష్మయ్య, బత్తుల భూమయ్య, కొల్లూరిఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ హామీలు నీటి మూటలేనా.



రామడుగు ప్రభాతవార్త: ఆకాల వర్షాల మూలంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ఎకరానికి 10000 రూపాయలు మంజూరు చేస్తున్నట్లు హామి ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్ మాటలు నీటి మూటలేనా అని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అధ్యక్షులు నాగి శేఖర్ ప్రశ్నించారు. పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నాగిశేఖర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో రైతులు బస్టాండ్ నుంచి పోచమ్మచౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిశేఖర్ మాట్లాడుతూ మండలంలోవడగండ్ల వర్షాల మూలంగా అపార పంట నష్టం జరిగిందని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పలు గ్రామాల్లో క్షేత్రస్థాయి పర్యటన చెసినప్పటికి వ్యవసాయ శాఖ అధికారులు నిబంధనల పేరుతోపంటలు దెబ్బతిన్న రైతుల పేర్లను పరిహారపు జాబితాలో చేర్చుకోకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగిన 18 రోజుల తర్వాత అధికారులు సర్వే చేస్తే ఏం కనబడుతొందని అప్పటికే రైతులు పొలం ఎదుగుదల కోసం తగిన పురుగు మందులు ఎరువులు వేసుకుంటారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఎలాంటి అంక్షలు లేకుండా ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని లేని పక్షంలో రైతుల మద్దతు కూడగట్టి జిల్లా కలెక్టరెట్ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. రైతులు రాస్తారోకో చేస్తున్న సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింపజేశారు. అనంతరం రైతులు తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో రైతులు అనుపురం తిరుపతి, పల్నాటి చంద్రయ్య, గంటె మునిందర్, మ్యాదారం బ్రహ్మం, బొమ్మరవేణి బుచ్చయ్య, బాపురాజు, పిండి శ్రీనివాస్‌రెడ్డి, కోస్నా లక్ష్మారెడ్డి, మనోజ్, రాయనర్సు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుదత పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర



రామడుగు ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య కీలక పాత్ర పోషించి తెలంగాణ భగత్ సింగ్‌గా పేరొందారని ప్రాథమిక గొర్రె కాపారుల సహకార సంఘం అధ్యక్షులు ముత్త నరేష్ అన్నారు. సోమవారం గోపాల్‌రావుపేట గ్రామంలో దొడ్డి కొమురయ్య 96వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.ఈ కార్యక్రమంలో కుల సంఘ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తిని కొనసాగించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతుత్సవంలో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి, దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలంగాణ ప్రాంతంలోని మహనీయులను స్మరించుకుంటూ ప్రభుత్వం జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని, దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతీ ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించిందని, ఈ స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది, వసతి గృహ సంక్షేమ అధికారులు, సిబ్బంది, గొల్ల కురుమలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయం

చందుర్తి, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని మండల కుర్మ సంఘం అధ్యక్షులు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొల్ల కురుమ జాతికి గుర్తింపు లభించిందన్నారు.

## పది విద్యార్థులకు ఆటో సౌకర్యం కల్పించిన సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిదిలోని రాగంపేట ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే పదవ తరగతి విద్యార్థులు చొప్పదండి పట్టణంలోని పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యేందుకు ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి ఆటో సౌకర్యాన్ని కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. విద్యార్థులు చొప్పదండికి వెళ్లేందుకు రాగంపేట నుండి సమయానికి బస్సు సౌకర్యం లేదని తన గ్రామంలోని విద్యార్థులు విద్యారంగంలో ఉన్నతులుగా ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా పచ్చజెండా ఊపి ఆటోను ప్రారంభించారు. విద్యార్థులందరూ ఉత్తీర్ణతను సాధించాలని దీవించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సింగాసాని కనుకయ్య, ఎరుకల తిరుపతి గౌడ్, దీకొండ గంగయ్య, భూతగడ్డల ఒదేలు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్య తెలంగాణ సాధ్యం

**- ఎంపిపి చిలుక రవీందర్**



చొప్పదండి ప్రభాతవార్త: ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్య తెలంగాణ సాధ్యమౌతుందని ఎంపిపి చిలుక రవీందర్ అన్నారు. ఈ మేరకు శ్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పిల్లలు తల్లులు పౌష్టికాహారాన్ని తీసుకుంటేనే ఎదుగుదల ఉంటుందని అన్నారు.ప్రభుత్వం అందిస్తున్నసౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ స్వరూప, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ త్రిపల్ సింగ్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి, మెప్మా ఎండిఎం మానస, అంగన్‌వాడి ఉపాధ్యాయులు రిసోర్స్ పర్సన్లు, ఐజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఓఎఫ్ మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో అచీవర్స్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బంగారు పతకాలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :

గత నెలలో ఎస్ఓఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మ్యాథ్స్ ఒలంపియాడ్‌లో పాల్గొనగా స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర స్థాయి బంగారు పతకాలు సాధించారు. 4వ తరగతికి చెందిన అరుష్ వర్ధన్ గోల్డ్ మెడల్ సాధించగా పి.అక్షర, కె.సాయిరతన్, పి.మనస్విని, ఆర్.స్నిగ్ధశ్రీ, కె.రాఘవ రెడ్డి, ఎం.నిత్యశ్రీ, బి.రిషిక, ఎల్.మధుమిత, హర్షవర్ధన్, జి.మనస్విని, పి.హాసిని, బి.ఎక్తాశ్రీ, జి.సిద్ధేశ్వర్, వి.శ్రీ వైష్ణవి, జి.భువనేష్ తదితరులు ద్వితీయ స్థానంలో నిలిచి పలు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలలో అనుభవం కలగడానికి ఈ తరహా పరీక్షల నిర్వహణకు సన్నద్ధం చేసి వారిని పాల్గొనేలా చేసి పతకాలు సాధించే విధంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ పల్లవి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చదువుతో పాటు సమాజంతో పాటు



ఎదగడానికి, పోటీతత్వం పెంపొందించుకోవడానికి వివిధ రకాల పోటీ పరీక్షలు రాయడం వల్ల ఆసక్తి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్ పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

### ఎమ్మెల్యే డా.రసమయి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని రాష్ట్ర సాంస్కృతికసారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, కరీంనగర్ సుడా చైర్మన్ టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుడా చైర్మన్ క్యాంప్ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బిఆఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్,



గ్రామసర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నెల్లి శంకర్, శాతరాజు యాదగిరి, రామగిరి ఆంజనేయులు, ఉండింటి శ్యామ్సున్, లక్ష్మారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### లలితాపూర్‌లో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

మానకొండూర్, ప్రభాతవార్త :

భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మానకొండూర్ మండలంలో లలితాపూర్ గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యడు జివి రామకృష్ణారావుతో కలిసి రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాల్గొన్నారు. అలాగే అన్నారంలో మాల సంఘం నూతన భవన నిర్మాణానికి భూమిపూజ, శ్రీనివాస్‌నగర్ గ్రామంలో మహిళా సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకిషన్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల సంక్షేమంకోసం పాటుపడుతున్నారన్నారు. నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో అన్ని కుల వర్గాల భవనాలను నిర్మించుకున్నామని, నియోజకవర్గంలో 84మహిళా సంఘ భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 8ఏళ్ల పాలనలో పల్లెలు



ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ప్రజలు మరొక్కసారి ఆదరించాలన్నారు. అనంతరం పలు గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్ మ్రరి కొండయ్య, బొట్ల కిషన్, కొట్టె నీలమ్మ, రొడ్డ పృథ్వీరాజ్, మాజీ సర్పంచ్ ఎరుకల భాగ్య, బిఆర్ఎస్ నాయకుడు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, దళిత సంఘం నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## రైల్వేగెట్ ఓపెన్ చేయాలని ఎంపికి వినతి

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని దేశరాజ్‌పల్లి లో నిర్మించిన రైల్వేలైన్ ఎస్‌సి నెంబర్ 25/ఈ కి సంబందించి పెండింగ్‌లో ఉన్న పని పూర్తి చేసే నిమిత్తం గత నెల 12న రైల్వేగెట్ మూసివేసి ఇప్పటివరకు ఇంకా గేటు తీయలేదు. దీంతో వెదిర గ్రామం నుండివెంకటగిరి వెళ్లే చుట్టూపక్కల పోలాల రైతులకు ఆవాసాలకు సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ రైల్వే గేటును వెంటనే ఓపెన్ చేసి ఉపశమనం కల్పించాలని కోరుతూ బిజేపి రాష్ట్ర అద్యక్షులు కరీంనగర్‌పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపి సంజయ్ రైల్వే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారిస్తానని హామీ ఇచ్చినట్లు వారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు ఉప్పు రాంకిషన్ వార్డు మెంబర్ జాతరగొండ ఐలయ్య, ముఖ్య మహేందర్, ముట్టె మహేందర్, ఏముండ్ల సాగర్, వేలుముల బారత్, ఏముండ్ల సంపత్, ఏముండ్ల శ్రీకాంత్, జాతరగొండ బీరయ్య, వేలుముల రాయుడు, గొండ మధు, తొంటి



శ్రీనివాస్, మొట్టే రాజు, ఏముండ్ల శ్రీవాస్, వేలుముల రాజేశం, కొల ఆనందం, ఏముండ్ల గట్టయ్య, ఏముండ్ల రాజయ్య, మిరపల్ల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ వర్ధంతి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈమేరకు ఎంపీపీ తోట నారాయణ ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంపీపీ మాట్లాడుతూ 27 ఏళ్ళ పాటు యుద్దాలలో గడిపి హిందు రాజులకు ఆదర్శంగా నిలిచి సువిశాల మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన ఛత్రపతి శివాజి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శారదలిగారెడ్డి,గ్రామశాఖ బిఆరెస్ బాస గంగారెడ్డి, ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షుడు తోట సుధీర్,ఉపాధ్యక్షుడుఅనీల్,కార్యదర్శి రమేష్,నాయకులు గంగాధర్,వెంకటేశం,రాజారెడ్డి,శంకర్,గంగారెడ్డి,గంగాధర్ యూత్ సభ్యులురాజేంధర్,నరేష్,రాజేష్,తదితరులు పాల్గొన్నారు.

## యూసుఫ్‌నగర్‌లో కంటి వెలుగు ప్రారంభం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ తోట నారాయణ,జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లు సోమవారం ప్రారంభించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటి వెలుగు గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కారాంగౌడ్, ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియంకసురేష్‌గౌడ్,కంటి వెలుగు అధికారులు ధనుంజయ్,ఎఎన్ఎం రజిత,అశకార్యకర్తలు, వార్డుసభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాకర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి, జివిఆర్



మానకొండూర్, ప్రభాతవార్త :

మండలం సదాశివపల్లికి చెందిన సింగిల్‌విండో డైరెక్టర్ కొమ్ముల కరుణాకర్‌రెడ్డి అమ్మమ్మ లస్మవ్వ ఇటీవల మృతిచెందారు. సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు బాధిక కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కముటం సంపత్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి సంపత్‌రెడ్డి, ఏనుగు చుక్కారెడ్డి, రామిడి చుక్కయ్య పాల్గొన్నారు.

# ఆర్జీలను సత్వరమే పరిష్కారం చేయాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఆర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించి వచ్చిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరించిన వాటికి సవివరమైన వివరణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. కాగా ప్రజావాణిలో మొత్తం 52 దరఖాస్తులు రాగా, అందులో 41 రెవెన్యూ సంబంధింత సమస్యలపై, 11 ఇతర శాఖలకు సంబంధించినవని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులున్నారు.

## జమ్మికుంట వారసంత వేలంను రద్దు చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు



**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని వారసంత (అంగడి) వేలంపాటను వ్యాపారులు సిండికేట్‌గా మారి గతంలో కంటే తక్కువ పాట పాడి దక్కించుకున్నారని అట్టి వేలం పాటను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్ కు సోమవారం కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివ కుమార్ గౌడ్ ఫిర్యాదు చేశారు. గతంలో రూ 45లక్షల వేలం పాట పాడి టెండర్ దక్కించుకోగా ఈసారి మాత్రం 37.65 లక్షలు దాటకుండా వ్యాపారం సిండికేట్‌గా మారి టెండర్ దక్కించుకున్నారని వారు తెలిపారు. దీంతో మున్సిపాలిటీకి రూ. 7.35 లక్షల ఆదాయం కోల్పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టెండర్ దక్కించుకున్న వారి నుండి పూర్తిస్థాయిలో వేలం పాటలో పాడిన డబ్బులను రికవరీ చేయాలని ఈసారి వేలంపాటలో సిండికేట్ గా మారి గతంలో కన్నా తక్కువ పాట పాడి మున్సిపల్ ఆదాయానికి గండి కొట్టిన వేలంను రద్దు పరిచి మరోసారి బహిరంగ వేలం నిర్వహించి మున్సిపాలిటీకి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. జమ్మి కుంట మున్సిపాలిటీ లో వారసంతా వేలంలో జరుగుతున్న అవినీతిపై తగు చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు.

## అగ్ని ప్రమాదాల నివారణకు జిల్లాలో 8 తనిఖీ బృందాల ఏర్పాటు

**- జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో సర్వే నిర్వహించాలి**

**- కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్**



**కరీంనగర్, ప్రభాతవార్త :** జిల్లాలో అగ్ని ప్రమాదాల వల్ల ఆస్తి, ప్రాణనష్టం సంభవించకుండా హాని కలిగించే స్థలాలు, భవనాలను తనిఖీ బృందాలు గుర్తించి నివేదిక సమర్పించాలని కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో అగ్నిమాపక భద్రత చర్యలపై అగ్నిమాపక, మున్సిపల్ కమిషనర్లు, ఎలక్ట్రిసిటీ, డిపిఓ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అగ్నిమాపక భద్రత చర్యల్లో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణకు జిల్లాలో హాని కలిగించే స్థలాలు, భవనాలు గుర్తించేందుకు 8 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక శాఖ, విద్యుత్, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖలు బృందంగా ఏర్పడి అగ్నిమాపక, భద్రత చర్యలకు సంబంధించి ఉమ్మడిగా తనిఖీలు నిర్వహించి హాని కలిగించే భవనాలు, స్థలాలను గుర్తించి నివేదిక సమర్పించాలన్నారు. ఈ బృందాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ఫంక్షన్ హాల్స్, గ్యాస్ గోడౌన్స్, ప్రభుత్వ కార్యాలయాలు, మిల్లుల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి హాని కలిగించే ప్రదేశాల, భవనాల నివేదికను సమర్పించాలని ఆదేశించారు. కలెక్టరేట్ భవన సముదాయం, సిపి, ప్రభుత్వ ఆసుపత్రులు, కోర్టు భవనాలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి సర్వే చేయాలన్నారు. ప్రమాద భవనాలుగా గుర్తించిన భవనాలలో భద్రత చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత ఆక్యూపైడ్, భవన యజమానిపై పంచాయతీ రాజ్ యాక్ట్, మున్సిపల్ యాక్ట్, ఫైర్ యాక్ట్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని భవనాలలో అగ్నిమాపక భద్రత చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వెంకన్న, డిపిఓ వీరబుచ్చయ్య, సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి డి.ప్రభాకర్, కరీంనగర్, జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపల్ కమిషనర్లు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, మండల పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్గియుండాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ - వాహనదారుడు హెల్మెట్ ధరించాలి**

**- మద్య సేవించి వాహనాలు నడపరాదు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రతి వాహనదారుడు ట్రాపిక్ నిబందనాలపై అవగాహన కల్గియుండాలని జిల్లా ఎస్పి అఖిల్‌మహాజన్ అన్నారు.ట్రాపిక్ నిబందనలపై జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ సోమవారం పోలీసు స్టేషన్ ఎదుట వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వాహనదారులు ట్రాపిక్ నియమ నిబందనలు పాటించకపోవడం వల్ల ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలని అన్నారు.సెల్‌పోన్ మాట్లాడుతు డ్రైవింగ్ చేయకూడదని అన్నారు.మద్య సేవించి వాహనలు నడపకుడదని తెలిపారు. వాహనాల కాగితాలు వాహనాలలో ఉంచుకోవాలని అన్నారు. వాహనాలకు అదనపు సైలెన్సర్లను బిగించి శబ్దకాలుష్యానికి కారణమవుతున్న వాహనాలపై నడిపే వారితో పాటు సదురు వాహనాలకు సంబందిచిన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.వివిధ రకాల వాహనాల క్రయవిక్రయల సందర్భంగా ఎలాంటి ధృవపత్రాలు ఏర్పాటు చేసుకోనట్లయితే కొనుగోలు చేసిన వాహనదారుల ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వాహనాలను విక్రయించిన వారే ఇందుకు భాద్యులుగా భావిస్తూ చర్యలు తీసుకుంటామని తెలిపారు.గత వారం రోజుల్లో స్పెషల్ డ్రైవింగ్ జిల్లాలోని పోలీసు స్టేషన్‌లలో వాహనాలు తనిఖీ చేసట్టగా నెంబర్ ప్లేట్ లేని 458, వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు.ట్రాపిక్ నియమాలు పాటించని 1754 వాహనాలు నడుపడం,సెల్ పోన్ డ్రైవింగ్ త్రిబుల్ రైడింగ్ వంటి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ తనీఖిలలో పట్టణ సిఐ అనిల్ కుమార్,ట్రాపిక్ ఎస్ఐ రాజు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను అధికారులు**

## సత్వరమే పరిష్కరించాలి

**- కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్**



**కరీంనగర్, ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ సూచించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం ద్వారా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీదారుల నుండి 204 దరఖాస్తులను అదనపు కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం ద్వారా స్వీకరించిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిష్కరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ 22, జిల్లా పంచాయతీ అధికారి 11, పోలీస్ కమిషనర్ 4, కరీంనగర్ రూరల్ తహశీల్దార్ కార్యాలయానికి 44, కొత్తపల్లి తహశీల్దార్ 11, కరీంనగర్ ఆర్‌డిఓ కార్యాలయానికి 8, మిగిలిన అన్ని శాఖలకు కలిపి 112 ధరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వి.శ్యాంప్రసాద్ లాల్, ఆర్‌డిఓ ఆనంద్‌కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## డయల్ 100తో 3,700 ఫిర్యాదుల పరిష్కారం

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు**



**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త :** శాంతిభద్రతలకు సంబంధించి తలెత్తే సమస్యలపై సత్వరం స్పందన, పరిష్కారం కోసం ఏర్పాటైన డయల్ 100 సేవలకు గత మార్చి నెలలో 3 వేల 700 అత్యవసర ఫిర్యాదులు అందగా పరిష్కరించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. దోపిడి, దొంగతనాలు, తగాదాలు, రోడ్డు ప్రమాదాలు, హత్యలు, హత్యాయత్నాలు, ఆత్మహత్యలు, తప్పిపోవడం, కిడ్నాప్, అత్యాచారయత్నాలు, గృహహింస, అసాంఘిక కార్యకలాపాలు మొదలైన ఆపదలు సంభవించిన సందర్భంలో బాధితులు డయల్ 100 సేవలను సద్వినియోగం చేసుకుంటున్నారన్నారు. జిల్లాలో గత మార్చి నెలలో 3 వేల 700 ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడం జరిగిందన్నారు. అందులో 27 ఫిర్యాదులపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. శారీరక నేరాలకు సంబంధించి 220, మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి 311, రోడ్డు, అగ్ని ప్రమాదాలకు సంబంధించి 130, ఆస్తికి సంబంధించిన నేరాలు 07, ఆత్మహత్య, ఆత్మహత్యాయత్నాలకు సంబంధించి 42, ఇతర నేరాలకు సంబంధించి 2 వేల 990 ఫిర్యాదులు డయల్ 100 ద్వారా స్వీకరించడం జరిగిందని పోలీస్ కమిషనర్ సుబ్బరాయుడు వెల్లడించారు.

## గుర్తు తెలియని వాహనాలకు వేలం

**- రామగుండం సిపి రెమా రాజేశ్వరీ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం కమీషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో యాజమానులు తీసుకోకుండా ఉన్న వాహనాలు, గుర్తు తెలియని వాహనాలకు వేలం వేయనున్నట్లు సిపి రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో తెలిపారు. రెండు జిల్లాలకు సంబంధించిన వాహనాలను బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్‌కు తరలించినట్లు తెలిపారు. మొత్తం రెండు జిల్లాల వ్యాప్తంగా 81 వాహనాలను వేలం వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. వాహనాలకు సంబంధించిన పూర్తి వివరాలను రామగుండం కమీషనరేట్ పోలీసు శాఖ అధికారిక వెబ్ సైట్, ఫేస్ బుక్, ట్విట్టర్‌లో పొందుపరిచినట్లు వివరించారు. వాహనాల యాజమానులు, ఆరు నెలల వ్యవధిలో సరైన ధృవ పత్రాలను చూపించి తిరిగి తీసుకోవచ్చని, లేకపోతే వాటిని వేలం వేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు ఎంటి విభాగం ఆర్ఐ మధూకర్ 8712656616, ఆర్ఐ అంజన్న 8712656621లను సంప్రదించాలని సూచించారు.